



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక · PEN POWER TELUGU DAILY · ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 228 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 24 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 228 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 24 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటాం

- వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు... హంతకులకు మాస్ వార్నింగ్
- ఒంగోలులో మొన్న టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య
- నిన్న అమ్మనబ్రోలు గ్రామానికి వచ్చిన చంద్రబాబు
- వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులకు పరామర్శ



**పెన్ పవర్ డెస్క్:**ఒంగోలులో మొన్న రాత్రి హత్యకు గురైన తెలుగుదేశం పార్టీ నేత వీరయ్య చౌదరి భౌతికకాయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ నివాళులర్పించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చేరుకున్న సీఎం, వీరయ్య చౌదరి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం, వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలుస్తోంది.అమ్మనబ్రోలుకు చేరుకున్న ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణ రెడ్డి, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు శాసనసభ్యులు, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు. వారు కూడా వీరయ్య చౌదరి భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, వీరయ్య చౌదరిని దారుణంగా హతమార్చారని వెల్లడించారు. కరడుగట్టిన నేరస్తుల కంటే దారుణంగా హత్య చేశారని, 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయంటే ఎలా చంపారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వారు భూమ్మీద ఉండేందుకు అనర్హులు... వారిని ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఇంత ఘోరానికి పాల్పడిన వ్యక్తులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని, తద్వారా వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తామని చెప్పారు. వీరయ్య చౌదరి ఎంతో సమర్థుడైన నాయకుడని, పార్టీకి ఎన్నో సేవలు అందించారని చంద్రబాబు కొనియాడారు. లోకేశ్ తో పాటు పాదయాత్రలో 100 రోజుల పాటు తిరిగాడని గుర్తు చేసుకున్నారు. ఎవరికి కష్టం వచ్చినా ఆదుకునే వ్యక్తి... పిలిస్తే పలికే నేత వీరయ్య... ఇలాంటి వ్యక్తిని చంపేశారని, నిందితులను వదిలిపెట్టే ప్రశ్నే లేదని పునరుద్ఘాటించారు. నిందితులు ఎంత తెలివైనవాళ్లు అయినా ఎక్కడో ఒక చోట క్లూస్ వదిలిపెడతారని, వారు ఎక్కడున్నా గాలించి పట్టుకుంటామని అన్నారు. హంతకుల కోసం 12 బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. ఈ మండలంలో టీడీపీకి 10 వేల ఓట్ల మెజారిటీ వచ్చిందంటే వీరయ్య చౌదరి సత్తా ఏంటో అర్థమవుతుందని అన్నారు. ఇటువంటి మంచి నాయకుడ్ని కోల్పోవడం బాధ కలుగుతుందని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలో ఉండి కూడా ఇలాంటి ఘోరాలు జరుగుతుండడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిక... మీరు కూడా కాలగర్భంలో కలిసిపోతారు జాగ్రత్త అంటూ వార్నింగ్ ఇచ్చారు.

కార్యకర్తలు భయపడ్డొదని, ఓ కుటుంబ పెద్దగా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నేర రాజకీయాలు చేసే పరిస్థితి కనిపిస్తోందని, అలాంటి వారిని అందరినీ తుదముట్టించే వరకు ఈ పోరాటం ఆగదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## పహల్గాం దాడికి త్వరలోనే గట్టి జవాబు ఇస్తాం

- ఉగ్రవాదులకు రక్షణ మంత్రి గట్టి జవాబు
- దాడికి పాల్పడిన వారికి, వెనకుండి నడిపించిన వారికీ గట్టి సమాధానం ఇస్తామని వ్యాఖ్య
- ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం ఉపేక్షించదని స్పష్టీకరణ




**పెన్ పవర్ డెస్క్:**జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులు, పౌరులే లక్ష్యంగా జరిగిన అత్యంత హేయమైన ఉగ్రదాడిపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ దాడిలో పలువురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, దాడికి పాల్పడిన ఉగ్రవాదులను, వారి వెనకుండి నడిపించిన సూత్రధారులను విడిచిపెట్టబోమని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఉగ్రవాదం పట్ల భారత్ ఏమాత్రం సహించబోదని ఆయన స్పష్టం చేశారు.దాడి ఘటన అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌తో సమావేశమయ్యారు.

వివరాలు 2లో..

## కదిరి మున్సిపాలిటీలో వైసీపీకి షాక్.. నెగ్గిన అవిశ్వాసం!



- శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాసం సఫలం
- ఛైర్‌పర్సన్ నజీమున్నీసా, వైస్ ఛైర్మన్లపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం
- మొత్తం 36 మందికిగాను 25 మంది కౌన్సిలర్లు తీర్మానానికి అనుకూలంగా ఓటు
- అవిశ్వాస సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు గైర్హాజరు
- కదిరి మున్సిపాలిటీ కూటమి వశం కావడంతో టీడీపీ సంబరాలు

**పెన్ పవర్ డెస్క్:** శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజీమున్నీసాతో పాటు వైస్ ఛైర్మన్లు గంగాదేవి, రాజశేఖర్ రెడ్డిలపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఈ పరిణామంతో కదిరి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ఖాతాలోకి చేరింది. కదిరి మున్సిపాలిటీలో మొత్తం 36 వార్డులు ఉండగా, అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు 25 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. హాజరైన సభ్యులందరూ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్లకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో అవిశ్వాసం నెగ్గినట్లు అధికారులు ప్రకటించారు. కాగా, అధికార వైసీపీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు ఈ సమావేశానికి హాజరు కాలేదు. ఎమ్మెల్యే కందికుంట

వివరాలు 2లో..

## ప్రధాని మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం..

- జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి
- అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- మోదీ నివాసంలో కీలక సమావేశం
- భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ



**పెన్ పవర్ డెస్క్:**జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి ఘటన తీవ్ర కలకలం రేపిన నేపథ్యంలో, దేశ రాజధాని న్యూఢిల్లీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశమైంది.

వివరాలు 2లో..

## ఖరీఫ్‌కు ఉత్తరాంధ్రకు నీరు అందించడమే లక్ష్యం

- ఉత్తరాంధ్రకు ఖరీఫ్ నాటికి గోదావరి జలాలు అందించడమే లక్ష్యమని నిమ్మల వెల్లడి
- పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు 8 ప్యాకేజీలుగా వేగవంతం
- రూ.1200 కోట్లతో పనులు... జూన్ కల్లా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు

వివరాలు 2లో..



## మహిళకు టోకరా వేసిన కేసులో అఘోరీకి రిమాండ్

- పూజల పేరుతో మహిళ నుంచి రూ.10 లక్షలు వసూలు
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు
- అఘోరీని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

**పెన్ పవర్ డెస్క్:** ప్రత్యేక పూజల పేరుతో ఓ మహిళ నుంచి రూ.10 లక్షలు వసూలు చేసి మోసగించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న అఘోరీకి చేవెళ్ల కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు అఘోరీని అదుపులోకి తీసుకుని, అనంతరం కోర్టు ముందు హాజరుపరిచారు. వివరాల్లోకి వెళితే, ఓ మహిళ తన సమస్యల పరిష్కారం కోసం

వివరాలు 2లో..



## దివ్యాంగుడైన ట్రైనర్ తో నేలపై కూర్చొని మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్

- ఏలూరు జిల్లా బుట్టాయిగూడెంలో మంత్రి నాదెండ్ల పర్యటన
- గిరిజన వెదురు హస్తకళల శిక్షణ, తయారీ, ప్రదర్శన కేంద్రం ప్రారంభం
- స్థానికులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్న మంత్రి నాదెండ్ల



**పెన్ పవర్ డెస్క్:**ఏజెన్సీ ప్రాంత గిరిజనుల నైపుణ్యానికి, ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తూ ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం పులిరాముడు గూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన వెదురు హస్తకళల శిక్షణ, తయారీ, ప్రదర్శన కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల

వివరాలు 2లో..

## టర్కీలో భూకంపం.. ఇళ్ల నుంచి పరుగు తీసిన ఇస్తాంబుల్ వాసులు

- టర్కీలో 6.2 తీవ్రతతో భూకంపం
- ప్రధాన నగరం ఇస్తాంబుల్‌లో కంపించిన భూమి
- ఇస్తాంబుల్‌కు నైరుతి దిశలో 40 కి.మీ దూరంలో భూకంప కేంద్రం
- బల్గేరియా, గ్రీస్, రొమేనియాలలో కూడా ప్రకంపనలు

**పెన్ పవర్ డెస్క్:**టర్కీలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.2 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు ఆ దేశ అత్యవసర నిర్వహణ సంస్థ (ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ) వెల్లడించింది. ఈ భూకంపం కారణంగా ఇస్తాంబుల్‌లో బలమైన ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) వెల్లడించిన వివరాల ప్రకారం, ఇస్తాంబుల్ నగరానికి నైరుతి దిశగా సుమారు 40 కిలోమీటర్ల దూరంలో, భూమికి 10 కిలోమీటర్ల లోతున భూకంప

వివరాలు 2లో..



## ఉగ్రవాదులు ప్రజలను మతం అడిగి హతమార్చడం దారుణం

- పహల్గామ్ ఉగ్రదాడిపై ఎంఐఎం అధినేత ఒవైసీ స్పందన
- దాడికి నిఘా వైఫల్యమే కారణమని తీవ్ర ఆరోపణ.
- కేంద్రం జవాబుదారీతనం వహించాలని డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన భయానక ఉగ్రవాద దాడి ఘటనపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఈ దాడి పూర్తిగా నిఘా వైఫల్యం వల్లే జరిగిందని ఆయన ఆరోపించారు. నేడు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఒవైసీ, ఈ దుశ్చర్యకు నరేంద్ర మోదీ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పహల్గామ్ ఘటనను

వివరాలు 2లో..

## పహల్గామ్ దాడి: భారత్‌కు ప్రపంచ దేశాల సంఘీభావం







- జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రపంచ నేతల తీవ్ర ఖండన
- ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, మారిషస్, న్యూజిలాండ్, సింగపూర్ అధినేతల దిగ్భ్రాంతి, సంతాపం
- భారత ప్రధాని మోదీకి ఫోన్ చేసి సంఘీభావం తెలిపిన ఆస్ట్రేలియా, మారిషస్ ప్రధానులు
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటన

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## దువ్వాడను ఆలస్యంగానైనా వదిలించుకున్నారా? లేకుంటే ఇది కూడా డ్రామానేనా?

వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను ఆ పార్టీ నాయకత్వం సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ నాయకత్వం దువ్వాడ శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తున్నట్లు వైసీపీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కేంద్ర కార్యాలయం నుంచి ఈ ఉత్తర్వులు రావడంతో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని అర్థమవుతుంది. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడినట్లు దువ్వాడపై వరసగా ఫిర్యాదులు రావడంతోనే శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసినట్లు ప్రకటనలో తెలిపింది. అయితే ఇది ఒక నాటకంగా ప్రత్యర్థి పార్టీలు చెబుతున్నాయి. ఎప్పుడో తీసుకోవాల్సిన నిర్ణయం ఇప్పుడు తీసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా ఎమ్మెల్సీ పదవి నుంచి కూడా దువ్వాడను తప్పిస్తేనే జనం నమ్ముతారంటున్నారు.

**అనంత బాబు విషయంలోనూ...**

గతంలోనూ ఎమ్మెల్సీ అనంతబాబు విషయంలోనూ ఇదే జరిగిందన్న విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య ఘటనలో నాడు అనంతబాబు జైలుకు వెళ్లారు. నిందితుడిగా చేర్చిన పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దళిత వ్యక్తిని చంపడమే కాకుండా తన కారులోనే పార్శిల్ చేసి ఇంటికి తీసుకు వచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించిన వైనం అప్పట్లోనే సంచలనం కలిగించింది. అయితే అనంతబాబుపై పార్టీ పరంగా చర్యలు తీసుకున్న వైసీపీ అధినాయకత్వం ఎమ్మెల్సీ పదవి నుంచి మాత్రం వేటు వేయలేకపోయింది. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ పనిచేయకపోవడంతో ఆ ఘటన పార్టీ ఓటమికి ఒక కారణంగా మారిందనే చెప్పాలి.

**కొత్తగా జరిగింది కాదే...**

ఇక దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం కొత్తగా జరగట్లేదు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న తంతు ఇది. దాదాపు ఏడాది కాలం నుంచి ఈ డ్రామా నడుస్తుంది. దువ్వాడ శ్రీనివాస్ భార్య వాణి, ఇద్దరు కుమార్తెలు ఆయన ఇంటివద్ద ఆందోళనకు దిగారు. .దువ్వాడ శ్రీనివాస్ తో వాణి వివాహమయింది. వారికి ఇద్దరు కుమార్తెలున్నారు. అయితే గత కొంత కాలం నుంచి ఇద్దరూ విడిపోయి ఉంటున్నారు. దువ్వాడ శ్రీనివాస్ గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అంతకు ముందు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేశారు. ఓటమి పాలు కావడంతో ఆయనకు వైఎస్ జగన్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. తర్వాత 2024 ఎన్నికల్లో టెక్కలి సీటును కూడా దువ్వాడ శ్రీనివాస్ కే జగన్ కేటాయించారు. దీంతో పాటు మాధురి అనే మహిళతో బయట చక్కెర్లు కొడుతున్నారు. అయినా సరే ఇప్పటి వరకూ పార్టీ చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

**ఇంతకాలం వెయిట్ చేసి...**

వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత దువ్వాడ శ్రీనివాస్ ఫ్యామిలీలో రచ్చ మొదలయింది. ఇది టెక్కలిలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రచ్చ అయింది. పార్టీకి కూడా తలనొప్పిగా మారింది. ఒక ఎమ్మెల్సీగా ఉండి భార్యకు విడాకులు ఇవ్వకుండా దువ్వాడ శ్రీనివాస్ మరో మహిళతో సహజీవనం చేస్తున్నారని ఆయన భార్య వాణి ఆరోపిస్తున్నారు. ఆమె ట్రాప్ లో పడి తమను పూర్తిగా వదిలేశారంటున్నారు. గత కొంతకాలంగా దువ్వాడ శ్రీనివాస్, మాధురి కలసి టూర్లు చేస్తున్నారు. అయినా పార్టీ పట్టించుకోలేదు. తిరుమలలోనూ ఫొటో షూట్ వివాదంగా మారింది. అయినా చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు తాజాగా ఆయనపై సస్పెన్షన్ వేట వేయడం డ్రామాగానే చూడాల్సివస్తుందని, పార్టీకి ఉత్తరాంధ్రలో జరుగుతున్న డ్యామేజీని కాపాడుకోవడానికే ఇప్పుడు సస్పెన్షన్ వేటు వేశారంటూ కామెంట్స్ సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. అందులో నిజం కూడా ఉంది కదా?

# కదిరి మున్సిపాలిటీలో వైసీపీకి షాక్.. నెగ్గిన అవిశ్వాసం!

- మొదటి పేజీ తరువాయి

వెంకటప్రసాద్ ఓటు అవసరం లేకుండానే కోరం ఉండటంతో తీర్మానం ఆమోదం పొందింది. గత కొంతకాలంగా ఛైర్‌పర్సన్ నజీమున్నీసాపై సొంత పార్టీ కౌన్సిలర్ల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతోందని, అభివృద్ధి పనులు జరగడం లేదని, పరిపాలనలో పారదర్శకత లోపించిందని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే టీడీపీ మద్దతుతో కొందరు కౌన్సిలర్లు అవిశ్వాస నోటీసు ఇచ్చారు. తీర్మానం నెగ్గడంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు మున్సిపల్ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో కదిరి మున్సిపాలిటీలో అవినీతి పెరిగిపోయిందని, పరిపాలనా సౌలభ్యం కొరవడిందని ఆరోపించారు. బడ్జెట్ సమావేశాలు కూడా సరిగా నిర్వహించలేని దుస్థితి నెలకొందన్నారు. అవిశ్వాసానికి మద్దతు తెలిపిన వైసీపీ కౌన్సిలర్లతో సహా సభ్యులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. హిందూపురం తర్వాత కదిరి మున్సిపాలిటీ కూడా కూటమి వశం కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

# మహిళకు టోకరా వేసిన కేసులో అఘోరీకి రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

అఘోరీని ఆశ్రయించారు. ప్రత్యేక పూజలు చేస్తే అన్ని కష్టాలు తొలగిపోతాయని నమ్మించిన అఘోరీ, సదరు మహిళ నుంచి దశలవారీగా సుమారు రూ.10 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. అయితే, ఎంతకాలమైనా తన సమస్యలు తీరకపోవడం, అఘోరీ ప్రవర్తనపై అనుమానం రావడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అఘోరీని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను చేవెళ్ల కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. ప్రాథమిక ఆధారాలు, వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, అఘోరీకి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో అఘోరీని సంగారెడ్డి సబ్ జైలుకు తరలించారు.

ఈ సందర్భంగా అఘోరీ మాట్లాడుతూ, తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి కేసు ప్రస్తుతం కోర్టు విచారణలో ఉందని, తాను పోలీసుల దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని తెలిపింది. కాగా, అఘోరీ ఇటీవల వర్షిణి అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వీరిద్దరినీ పోలీసులు మధ్యప్రదేశ్, యూపీ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండగా గుర్తించారు. అఘోరీని అదుపులోకి తీసుకుని నార్సింగి పీఎస్ కు తరలించారు. మరోవైపు, వర్షిణిని కౌన్సిలింగ్ సెంటర్ కు తరలించినట్టు తెలుస్తోంది.

# దివ్యాంగుడైన ట్రైనర్ తో నేలపై కూర్చొని మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్

- మొదటి పేజీ తరువాయి

శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు ప్రారంభించారు. మంత్రి నాదెండ్ల స్థానికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా, పలు అభివృద్ధి కార్యక్రమాలపై హామీ ఇచ్చారు.

**నేలపై కూర్చుని ఆప్యాయంగా పలకరింపు**

శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం, మంత్రి నాదెండ్ల మనోహర్ అక్కడి శిక్షకుడు, దివ్యాంగుడైన మారయ్యతో ప్రత్యేకంగా మాట్లాడారు. మారయ్య నేలపై కూర్చొని ఉండటాన్ని గమనించిన మంత్రి, తాను కూడా నేలపైనే కూర్చుని శిక్షణా కార్యక్రమం, కేంద్రం పనితీరు గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ, "ఈ కేంద్రంలో మూడు నెలల పాటు వెదురు హస్తకళలపై శిక్షణ ఇస్తాం. ఐటీడీఏ సహకారంతో శిక్షణకు అవసరమైన పరికరాలు అందిస్తున్నాం. ఏడాదికి నాలుగు బ్యాచ్‌లలో, ఒక్కో బ్యాచ్‌లో 200 మంది గిరిజన యువతకు శిక్షణ ఇస్తాం" అని వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి యూనిట్లు స్థాపించుకునేందుకు బ్యాంకుల ద్వారా రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు అందించే ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. తాము తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని మారయ్య మంత్రిని కోరగా, తక్షణమే చర్యలు తీసుకుంటానని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు.

**గిరిజన ఉత్పత్తులకు జాతీయ స్థాయి గుర్తింపు**

అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో పండే పంటలకు, హస్తకళల ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. "గిరిజన ప్రాంతాల్లో అపారమైన సహజ వనరులు, సారవంతమైన భూములు ఉన్నాయి. కానీ, ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లభించక గిరిజనులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు గిరిజన సహకార సంస్థ (జిసిసి) ను బలోపేతం చేస్తాం" అని అన్నారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు.

**స్థానిక సమస్యలపై తక్షణ స్పందన**

ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్య ఉందని చెప్పగా, గురువారం నుంచే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఐటీడీఏ పీఓను మంత్రి ఆదేశించారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, మే 1వ తేదీ నుంచి బస్సు సర్వీసు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల సమస్యను ఏడాదిలోగా పరిష్కరిస్తామని తెలిపారు. వైద్య సేవలపై ఫిర్యాదు చేయగా, ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటలకల్లా ఓపీ పూర్తి చేయాలని, మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

# ఉగ్రవాదులు ప్రజలను మతం అడిగి హతమార్చడం దారుణం

- మొదటి పేజీ తరువాయి

ఒక 'ఊచకోత'గా అభివర్ణించిన ఒవైసీ, ఉగ్రవాదులు మతం అడిగి అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా హతమార్చారని అన్నారు. "పహల్గామ్‌లో మతం అడిగిన తర్వాత ఉగ్రవాదులు అమాయక ప్రజలను విచక్షణారహితంగా చంపారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటనకు నిఘా వైఫల్యమే కారణం" అని ఆయన స్పష్టం చేశారు. ఇది గతంలోని ఉరి, పుల్వామా సంఘటనల కన్నా ప్రమాదకరమైనదని, తీవ్ర విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉగ్రదాడిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని, బాధిత కుటుంబాలకు సాధ్యమైనంత త్వరగా న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. నిన్న కూడా ఒవైసీ ఈ దాడిని ఖండించారు. సైనిక దుస్తుల్లో వచ్చి అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకోవడం హేయమైన చర్య అని, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్రాన్ని కోరారు. కాగా, మంగళవారం నాడు అనంత్‌నాగ్ జిల్లా పరిధిలోని పహల్గామ్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. 'మినీ స్విట్జర్లాండ్'గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో పర్యటిస్తున్న పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు.

# టర్కీలో భూకంపం.. ఇళ్ల నుంచి పరుగు తీసిన ఇస్తాంబుల్ వాసులు

- మొదటి పేజీ తరువాయి

కేంద్రం కేంద్రీకృతమై ఉంది. భూకంప తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇస్తాంబుల్ వాసులు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. టర్కీతో పాటు పొరుగున ఉన్న బల్గేరియా, గ్రీస్, రొమేనియా దేశాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి. భూకంపం వల్ల జరిగిన ఆస్తి నష్టం లేదా ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. సహాయక బృందాలు అప్రమత్తమై పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. 2023 ఫిబ్రవరిలో సంభవించిన పెను భూకంప విషాదం నుంచి టర్కీ పూర్తిగా తేరుకోలేదు. అప్పుడు 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం దేశంలో తీవ్ర విధ్వంసం సృష్టించింది. ఆ మహా విపత్తులో ఒక్క టర్కీలోనే 53,000 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సిరియాలో కూడా సుమారు 6,000 మంది మరణించారు.

# పహల్గాం దాడికి త్వరలోనే గట్టి జవాబు ఇస్తాం

- మొదటి పేజీ తరువాయి

అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి చర్యలకు పాల్పడిన వారికి సమీప భవిష్యత్తులోనే గట్టి సమాధానం చెబుతాం" అని హెచ్చరించారు. "దాడి చేసిన వారిని పట్టుకోవడమే కాదు, ఈ కుట్ర వెనుక తెరచాటున దాగి ఉన్న వారిని కూడా వదిలిపెట్టం. దాడి చేసిన వారిని, వారి వెనుక ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ ఐక్యంగా ఉందని, ఉగ్రవాదం పట్ల తమది 'జీరో టాలరెన్స్' విధానమని రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. అవసరమైన, తగిన ప్రతిచర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. భారత్ ఒక ప్రాచీన దేశమని, ఉగ్రవాదానికి భయపడదని అన్నారు.

# ఖరీఫ్‌కు ఉత్తరాంధ్రకు నీరు అందించడమే లక్ష్యం

పెన్ పవర్ డెస్క్:పోలవరం ప్రాజెక్టు పనులు, ముఖ్యంగా ఎడమ ప్రధాన కాలువ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ఈ ఖరీఫ్ నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజనీర్-ఇన్-చీఫ్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తితో కలిసి తొండంగి మండలం బెండపూడి, శంఖవరం మండలం అన్నవరం వద్ద నిర్మిస్తున్న పంపా అక్విడెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎడమ కాలువ పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నామని తెలిపారు.

"ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు పోలవరం ఎడమ కాలువను సందర్శించి, జూన్ 25 కల్లా మొదటి దశ పనులు పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీరిస్తామని హామీ ఇచ్చారు. ఆ మాట నిలబెట్టుకునేందుకు తక్షణమే రూ.1200 కోట్లు మంజూరు చేసి, టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభించాం" అని మంత్రి వివరించారు. ఎడమ కాలువ పనులను మొత్తం 8 ప్యాకేజీలుగా విభజించి

ఏకకాలంలో పనులు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొన్నిచోట్ల పనులు క్లిష్టంగా ఉన్నాయని, ముఖ్యంగా పంపా అక్విడెక్ట్ వద్ద ఇటీవల వరకు నీరు నిలిచి ఉండటం, ఇప్పుడు నీటిని తోడి లోతుగా ఫౌండేషన్ పనులు (సుమారు 100 అడుగుల లోతు) చేయాల్సి రావడం సవాలుగా ఉందని అన్నారు. పోలవరం ప్రధాన డ్యామ్ పనుల పురోగతి గురించి మాట్లాడుతూ, డయాఫ్రం వాల్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఏప్రిల్ 20 నాటికి 200 మీటర్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఇప్పటికే రెండు కట్టర్లు పనిచేస్తుండగా, ఈ నెలాఖరుకు మూడో కట్టర్ రానుందని చెప్పారు. డిసెంబర్ 2025 నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. మొత్తం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే సాంకేతిక అంశాలు అనుకూలిస్తే 2027 జూన్ నాటికి, అంటే గోదావరి పుష్కరాల సమయానికి పూర్తి చేసే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి నిమ్మల తెలిపారు.

# పహల్గామ్ దాడి: భారత్‌కు ప్రపంచ దేశాల సంఘీభావం

పెన్ పవర్ డెస్క్:జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన దారుణ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఈ హేయమైన చర్యలో పదుల సంఖ్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల పలు దేశాధినేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో భారత్‌కు అండగా ఉంటామని, ఉగ్రవాదంపై పోరులో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని స్పష్టం చేశారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ బుధవారం స్పందిస్తూ, పహల్గామ్‌లో జరిగినది హేయమైన ఉగ్రదాడి అని పేర్కొన్నారు. వివిధ వర్గాలకు చెందిన అనేక మంది స్త్రీ, పురుషులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాల దుఃఖాన్ని పంచుకుంటున్నామని, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారోట్ కూడా ఈ అమానవీయ దాడి నేపథ్యంలో భారత్‌కు తమ సంపూర్ణ సంఘీభావం ఉంటుందని స్పష్టం చేశారు.

ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ నేరుగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. జమ్మూ కశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్న ఈ అర్థరహిత హింస యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆస్ట్రేలియా, భారత్ మంచి మిత్రులని, ఈ క్లిష్ట సమయంలో భారత్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని అల్బనీస్ హామీ ఇచ్చారు. ఉగ్రవాదంపై పోరులో సహకారం అందిస్తామని తెలిపారు. మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గులామ్ కూడా ప్రధాని మోదీకి ఫోన్ చేసి, పహల్గామ్ దాడిని పిరికిపంద చర్యగా ఖండించారు. అమాయకుల హత్య పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ దుఃఖ సమయంలో భారత ప్రజలకు అండగా ఉంటామని, ఉగ్రవాదంపై పోరులో ఇరు దేశాలు ఐక్యంగా నిలుస్తాయని రామ్‌గూలమ్ స్పష్టం చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ సైతం కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం దిగ్భ్రాంతికరమని, ఈ కష్ట సమయంలో న్యూజిలాండ్ ప్రజల ఆలోచనలు భారత ప్రజలతోనే ఉన్నాయని ఆయన 'ఎక్స్' లో పేర్కొన్నారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ కూడా పహల్గామ్ దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని సింగపూర్ తీవ్రంగా ఖండిస్తుందని, ఈ సమయంలో భారత్‌కు అండగా నిలుస్తామని తెలిపారు. మంగళవారం నాడు పహల్గామ్ సమీపంలోని బైసరన్ లోయ ప్రాంతంలో పర్యాటకులపై ఈ దాడి జరిగింది. సమీపంలోని దట్టమైన అడవుల నుంచి వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలో పర్యాటకులు మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో జరిగిన అత్యంత దారుణమైన దాడుల్లో ఇది ఒకటిగా భావిస్తున్నారు. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) ఈ దాడికి బాధ్యత వహించినట్లు ప్రాథమిక నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై అధికారిక ధృవీకరణ ఇంకా రావాల్సి ఉంది. ఈ దాడి నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. లోయ వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసి, అదనపు బలగాలను మోహరించారు.

# ప్రధాని మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం..

- మొదటి పేజీ తరువాయి

లోక్ కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరుగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ భేటీకి అధ్యక్షత వహిస్తున్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జయశంకర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వీరితో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ త్రిపాఠి, ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమన్ ప్రీత్ సింగ్‌లు కూడా హాజరై తాజా భద్రతా పరిస్థితులపై చర్చిస్తున్నట్లు సమాచారం. పహల్గాం ఉగ్రదాడి అనంతరం జమ్మూకశ్మీర్‌లోని భద్రతా పరిస్థితులు, తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, పహల్గాం దాడికి సంబంధించి భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలు, భద్రతాపరమైన అంశాలపై కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా, ఈ సీసీఎస్ సమావేశానికి ముందే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పహల్గాం దాడికి పాల్పడిన వారిని ఉద్దేశించి హెచ్చరికలు జారీ చేసిన విషయం గమనార్హం. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు. ప్రస్తుతం జరుగుతున్న ఉన్నత స్థాయి సమావేశం అనంతరం కీలక ప్రకటన వెలువడే అవకాశం కనిపిస్తోంది.

## చోడవరం ప్రైవేట్ స్కూల్స్ లో సత్తా చాటిన ఏడమ్స్ స్కూల్

**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 23:**పది ఫలితాల్లో చోడవరం ఏడమ్స్ స్కూల్ విద్యార్థులు 591 మర్క్స్ తో విజయ కేతనం ఎగరవేశారు. ఓరుగంటి. రిషికేష్ 591 మర్క్స్ రాగ,మరొక స్టూడెంట్ అయినా ద్వారాపూడి పునీత్ 591 మార్కులు రావటం చాలా ఆనందంగా ఉందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తపరుచారు, స్కూల్ కరెస్పాండంట్ బి. పాల్గున్ వారికీ స్కూల్ తరుపున శుభాభినందనలు తెలిపారు




పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

## పహల్గామ్ ఉగ్రవాదులు దాడి పిరికి పంద చర్య... హేయమైంది

**తేదేపా రాష్ట్ర కార్యదర్శి వి.వీరేష్ చంద్ర దేవ్...**

**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్23,**పహల్గామ్‌లో పర్యాటకుల పై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది అత్యంత హేయమైన పిరికి పంద చర్య అని హృదయ విదారకమైన పని అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అమానుషమైన చర్య. బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఇలాంటి ఉగ్ర చర్యలకు మన సమాజంలో స్థానం లేదు. ఈ విషాద సమయంలో మనం బాధిత కుటుంబాల వెంట నిలుస్తూ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా భారత దేశం ప్రజలు నిలవాలని కోరారు.



## పది ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లా టాప్..

విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**కురుపాం /పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 23 :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. 10వ తరగతిలో విజయం సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. జిల్లావ్యాప్తంగా 10,286 మంది విద్యార్డులు పరీక్షలకు హాజరుకాగా, 9,659 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 93.90 ఉత్తీర్ణత శాతంతో రాష్ట్రంలోనే జిల్లా తొలి స్థానంలో నిలిచిందని అన్నారు.గతేడాది 10,443 మంది విద్యార్థులు హాజరు కాగా, 10,064 మంది ఉత్తీర్ణత సాధించి 96.37 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే జిల్లా టాప్ గా నిలిచిందని, 2023 సం.రంలో 10,689 మంది విద్యార్థులు హాజరు కాగా, 9,350 మంది ఉత్తీర్ణత సాధించి 87.47 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలోనే మన్యం జిల్లాకు వరుసగా మూడవ సారి మొదటి స్థానం రావడానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న అధికారులకు కలెక్టర్ ఈ సందర్భంగా హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న విద్యా సం.రంలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను తొలి స్థానంలో నిలపాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

ఎంపీడీవో శ్రీనివాసరావు

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 23 :-** నేడుజాతీయపంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ సమావేశ మందిరం నందు మండల పరిషత్ అధ్యక్షులు కోరాబు అనూష దేవి వారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది. చింతపల్లి ఎంపీడీవో యూత్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నకు జిల్లా ప్రాదేశిక సభ్యులు మరియు చింతపల్లి మండల ఎంపీటీసీలు హాజరు కావాల్సిందిగా తెలియజేయడమైనది





## ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పిద్దాం

- కరిముక్కిపుట్టు ప్రధానోపాధ్యాయుడు కే గణపతి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 23.**ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని కరిముక్కిపుట్టు ప్రధానోపాధ్యాయుడు కె గణపతి అన్నారు. మనబడి మనందరి బాధ్యత, ప్రభుత్వ బడుల్లోనే పిల్లలకు చేర్పిద్దాం - ప్రభుత్వ బడులని కాపాడుదాం అంటూ కరిముక్కి ఫుట్ పంచాయతీ కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు కే గణపతి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణ నుండి పురవీధుల్లో ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ చైర్మన్ విద్యార్థిని విద్యార్థులు తల్లితండ్రులతో ప్లకార్డులు పట్టుకుని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు గణపతి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ప్రభుత్వ బడులను కాపాడుకోవాలంటే ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు చేర్పించాలని అయన అన్నారు. ప్రభుత్వం బడుల్లోనే చేర్పిస్తే ప్రభుత్వం ద్వారా పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు పొందే అవకాశం ఉన్నదని ప్రైవేట్ పాఠశాలలు చేర్పిస్తే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఫీజుల రూపంలో అధిక మొత్తంలో వసూలు చేస్తారని ఆయన గుర్తు చేశారు. మన పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం - ప్రభుత్వ బడులను కాపాడుదాం అంటూ పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కే గణేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎం చిన్న గున్నిపడాల్, రామదాసు, రాంబాబు, సరస్వతి, వసంతకుమారి, డి చంద్రమ్మ, వైసిపి నేత రాంప్రసాద్ గ్రామస్తులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యుఎల్సి భూముల క్రమబద్దీకరణ కోసం దరఖాస్తు చేసుకోండి.

- అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో 150 చదరపు గజాల కంటే తక్కువ ఉన్న భూములను
- లబ్ధిదారులకు ఉచితంగానే క్రమబద్దీకరణ చేస్తాం
- అర్బన్ తహసీల్దార్ రమేష్.



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్ విశాఖపట్నం, ఏప్రిల్ 23 :**నగరంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో ఉన్న భూములను ప్రభుత్వ నిభంధనల ప్రకారం క్రమభద్దీకరణ చేయడం కోసం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని విశాఖపట్నం అర్బన్ తహసీల్దార్ ఎం.రమేష్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలో పలు ప్రాంతాల్లో భూములు అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో ఉన్నాయని, వాటిని ఆయా లబ్దిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచితంగానే క్రమబద్దీకరణ చేస్తామన్నారు. దీనికి సంబంధిం చి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరి 22వ తేదీన 27వ నంబర్ జిఓ ను విడుదల చేసిందన్నారు. దీని ప్రకారం అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో 150 చదరపు గజాల కంటే తక్కువ ఉన్న భూములను ఆయా లబ్ధి దారులకు ఉచితంగానే క్రమబద్దీకరణ చేస్తా మన్నారు. 150 చదరపు గజాల కంటే ఎక్కువ ఉంటే దానికి ప్రభుత్వ ధరను వసూలు చేస్తా మన్నారు. అలానే జిఓ నెంబర్ 30 ప్రకారం ఎటువంటి అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న లబ్దిదారులకు కూడా 150 చదరపు గజాల స్థలం వరకు ఉచితంగానే క్రమబద్దీకరణ చేస్తామన్నారు. అయితే వీటి కోసం ఆయా లబ్దిదారులు తమ రిజిస్టర్డ్ డాక్యుమెంట్, దాని లింక్ డాక్యుమెంట్, మున్సిపల్ పన్ను రశీదు, అధార్ కార్డు, లేటెస్ట్ ఈసి, గూగుల్ సర్వే రిపోర్టు, మరియు దీనికి సంబంధిచిన మూడు దరఖాస్తులు తమ ప్రాంత విఆర్ఓ లకు ఈ సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ లోపున అందచేయాలన్నారు. అలానే 296 జిఓ ప్రకారం 2015-16 సంవత్సరంలో నగర పరిధిలో సుమారు 3500 మంది లబ్దిదారులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను కూడా త్వరలోనే రిజిస్ట్రే షన్లు చేస్తామన్నారు.

## పదో తరగతి ఫలితాలో మండల టాపర్ గా కిముడు తనుశ్రీ

**మండలంలో పదో తరగతి ఉత్తర్ణత 31.25 శాతం.**

**ఏ టి డబ్ల్యూ ఓ స్వర్ణలత.**

**విద్యాశాఖ అధికారులు కోడా కృష్ణమూర్తి, రత్నా కుమార్.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 23.**పదో తరగతి పరీక్ష ఫలితాలలో ముంచంగిపుట్టు మండల టాపర్ గా 480 మార్కులతో కిముడు తనుశ్రీ టాపర్ గా నిలిచారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో 31.25 శాతం ఉత్తీర్ణత సాధించారని ఏ టిడబ్ల్యూ ఓ స్వర్ణలత, మండల విద్యాశాఖ అధికారులు కృష్ణమూర్తి, రత్న కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. 2024-25 విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో మండల వ్యాప్తంగా 31.25 శాతం విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని వారు తెలిపారు. ఈ ఫలితాలలో బంగారుమెట్ట జిటిడబ్ల్యూ ఏ గర్ల్స్ పాఠశాల విద్యార్థిని కిముడు తనుశ్రీ 480 మార్కులతో మండల టాపర్ గా నిలిచిందని అన్నారు. మండల టాపర్ గా నిలిచిన తనుశ్రీ నీ అభినందిస్తున్నమన్నారు. మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలలో 448 మంది విద్యార్థులు హాజరుకాగా, 140 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 308 మంది ఫెయిల్ కావడం జరిగిందని వారు తెలిపారు. మండలంలో విద్యావ్యవస్థ బలోపేతానికి తమ వంతు సహాయశక్తుల కృషి చేస్తున్నామని, విద్యార్థులకు బేస్ లైన్, మిడ్లైన్, ఎండ్ లైన్ టెస్టులను నిర్వహించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని అన్నారు. మండల వ్యాప్తంగా పాఠశాల భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న 43 పాఠశాలలకు గాను, మొదటి విడతగా 16 పాఠశాలలకు నూతన భవనాలు మంజూరు కావడం జరిగిందని, ఒక్కొక్క పాఠశాలకు 13 లక్షల మంజూరు కాగా ప్రధానోపాధ్యాయుల ఖాతాలో మొదటి విడతగా ఐదు లక్షలు జమ చేయడం జరిగిందని అన్నారు. మిగిలిన పాఠశాలలకు కూడా రెండో విడత త్వరలో మంజూరు అవుతుందని వారు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో కూడా విద్యావ్యవస్థ బలోపేతానికి, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.



## వాహనాల తనిఖీల్లో115 కేజీలు గంజాయి పట్టుకున్న పోలీస్




- ఆటో,మోటర్ బైక్ సీజ్ చేసిన పోలీస్
- ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 23 :-** చింతపల్లి మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ కీలక ఆపరేషన్ లో పోలీసులు 115 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని నలుగురిని అరెస్టు చేయడం జరిగిందని సిఐ వినోద్ బాబు తెలిపారు బుధవారం చింతపల్లి ఏ ఎస్ పి కార్యాలయంలో ఏ ఎస్ పి నవ జ్యోతి మిశ్రా పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం గ్రామ శివారులో పోలీసులు వెహికల్ చెకింగ్ చేస్తుండగా పోలీసులను గమనించిన ఒక ఆటోలోని ఇద్దరు వ్యక్తులు, బైక్ పై వస్తున్న మరో ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా! పోలీసులు తక్షణమే స్పందించి వారిని పట్టుకున్నారని అన్నారు. అనంతరం ఆటోను బైక్ ను తనిఖీ చేయగా! ఆటోలో 115 కిలోల గంజాయి లభించిందని అన్నారు. పట్టబడిన నిందితులపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం క్రైమ్ నెంబర్ 5/2025 కింద కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు మాట్లాడుతూ పట్టబడిన నిందితులను గంజాయి సరఫరాదారుని %ఘా%1గా, గంజాయి సాగు చేసి అమ్మేవాడిని %ఘా%2గా, బెంగళూరుకు చెందిన కొనుగోలుదారుడిని %ఘా%3గా, గంజాయి రవాణా నిర్వహించేవారిని %ఘా4, ఘా%5 కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ ఆపరేషన్ లో మొత్తం 115 కిలోల గంజాయి, ఒక ఆటో, ఒక బైక్, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

ఈ కార్యాచరణలో చురుకైన పాత్ర పోషించిన సిబ్బందిని చింతపల్లి ఏ ఎస్ పి అభినందించారు. అన్నవరం ఎస్ఐ వీరబాబు మాట్లాడుతూగంజాయి సాగు రవాణా పై ఉక్కుపాదం మోపడం జరిగిందని మాదక ద్రవ్యాల రవాణాపై పోలీసుల దాడులు కొనసాగుతాయని ఆయన తెలిపారు.



## హుకుంపేటలో భారీ వర్షం. పొంగి పోరలినా డ్రైనేజీ కాలువలు..






**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 23.** హుకుంపేట మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం దాదాపుగా గంటన్నర పాటు వడగండ్లతో ఎడతెరిపిలేని వర్షం కురిసింది దీంతో డ్రైనేజీ కాలువాలు అన్ని పొంగి పోరిలాయి. హుకుంపేట కామయ్యపేట జంక్షన్ దగ్గరలో మురికి కాలువ లోంచి నీరంతా రోడ్లపై చేరాయి. దీంతో పరిసర ప్రాంతాలన్నీ దుర్గంధంతో నిండిపోయింది. హుకుంపేట డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్లనే చిన్నపాటి వర్షాలకు కూడా ఇలానే వర్షపు నీరు అంతా . రోడ్లపై చేరి చెత్త చెదారంతో నిండిపోయి రాకపోకలు తీవ్ర ఆటంకాలు. కలుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు మురుగు కాలువ పూడిక తీయించాలని ప్రజలు కోరుతున్నారు

## పదో తరగతి ఫలితాల్లో హుకుంపేట మండల మొదటి స్థానంలో నిలిచిన సప్ప త్రీ భువనేశ్వరి..



**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 23.** 2025 సంవత్సరం పదో తరగతి పరీక్షా ఫలితాలు రాష్ట్రంలో విడుదలకాగా. హుకుంపేటమండలంలొ. అత్యధిక మార్కులు సాధించి. మొదటి స్థానంలో నిలిచింది.

సప్ప త్రీ భువనేశ్వరి. 600 మార్కులకు. గాను 446 మార్కులు సాధించి మండల ఫస్ట్ గా నిలిచింది. దీంతో తల్లిదండ్రులు ఆమెకు స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. కగా సప్ప త్రీ భువనేశ్వరి తల్లితండ్రులు. సంతల్లో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తారు. పేద ఇంటి కుటుంబం నుండి అత్యధిక మార్కులు. సాధించినటువంటి. సప్పత్రి భువనేశ్వరి మాట్లాడుతూ. తల్లితండ్రులు ప్రోత్సాహం. ఉపాధ్యాయులు ప్రోత్సాహం. వలనే ఇన్ని మార్కులు సాధించాను అని. ఆమె తెలిపారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే. ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుతానని ఆమె పత్రిక విలేకరులకు తెలిపారు.

## ఆదివాసి ఆత్మగౌరవ సభ , ర్యాలీ కరపత్రాలు విడుదల....



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్-23.** మే నెల 7వ తేదీన జరగబోయే ఆత్మగౌరవ సభ ర్యాలీ కరపత్రాలను విడుదల చేస్తూ రాష్ట్రంలో ఆదివాసులకి జరుగుతున్న అన్యాయంపై ప్రజలు మరియు ప్రజా సంఘాలు ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సభ నిర్వహి స్తున్నామని సంఘం ప్రతినిధులు బుధవారం తెలియజేసారు.

ఎన్నో సంవత్సరాలగా ఎదురు చూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చిందనే సంతోషం కనీసం ఏ ఒక్క ఆదివాసుల్లో కూడా లేకపోవడం చాలా బాధాకరమని, ప్రభుత్వం వెంటనే దిని పై స్పందించాలని కోరుతూ ఈ క్రింది

డిమాండ్స్ నెరవెర్చాలని కోరారు.

: ఆదివాసులు ప్రత్యేక ఉద్యోగ చట్టం చేయటం.

: 1/70 చట్టం పరిరక్షించడం .

: ఏజెన్సీలో ఉన్న ప్రతి ఆదివాసికి టిడ్కో తరహాలోని ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వడం.

: ట్రైబల్ అడ్వైజర్ కమిటీ నియమించాలి.

:ప్రతి ఆశ్రమ పాఠశాలలో వైద్య సిబ్బందిని నియమించాలి.

అనే డిమాండ్స్ తో బహిరంగ సభ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు , ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రచార కమిటీ వైస్ చైర్మన్ రోబ్బా లోవరాజు,జేఏసీ వైస్ చైర్మన్ దుక్క సీతారాం, ఇంటికుప్పల రామకృష్ణారావు,లక్ష్మయ్య,సూర్యం,కొండలరావు, గిరిజన నాయకులు అందరూ పాల్గొన్నారు.

# కబ్జాలన్నింటిపైనా బుల్డోజర్ తోలండి..

- కబ్జాకు గురైన చెరువులు, గెడ్డలు, ప్రభుత్వ స్థలాలను రక్షించాలి
- పక్షపాతం లేకుండా ఆక్రమణలు తొలగించాలి
- చెరువుల్లో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలు, రెవెన్యూ సిబ్బంది భవనాలను తొలగించాలి
- పనిగట్టుకొని కొందరివి కాకుండా... అదే పనిగా అందరివి తొలగించాలి
- రాజకీయకక్షలకు తావివ్వకుండా కబ్జాదారులు ఏ పార్టీ అయినా బుల్డోజర్ తోలాల్సిందే
- చెరువులను, ప్రభుత్వ స్థలాలను సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలి
- పార్వతీపురం డిప్యూటీ తహసిల్దారును కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్,ఏప్రిల్ -23:** పార్వతీపురంలో జరిగిన కబ్జాలన్నింటిపైన బుల్డోజర్ తోలాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం డిప్యూటీ తహసిల్దార్ పి.కిరీటిని కలిసి పార్వతీపురం పట్టణం, మండలంలో జరిగిన చెరువులు, ప్రభుత్వ స్థలాలు కబ్జాపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ కక్షలకు తావివ్వకుండా ఏ పార్టీ వారైనా ఎంతటి వారివైనా వాటి పైకి బుల్డోజర్ తీసుకెళ్లి కబ్జాలు తొలగించాలన్నారు. చెరువులు, గెడ్డలు, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయ్యాయన్నారు. వాటిల్లో కొంతమంది అక్రమార్కులు పక్కా భవనాలు కూడా నిర్మించారన్నారు. బిళ్ళబంధ, దేవుడిబంధ, నెల్లిచెరువు, లక్ష్మ నాయుడు చెరువు, కోదువానిబంధ, లంకెల చెరువు, వరహాల గెడ్డ, సంఘం నాయుడు చెరువు, రాయబంధ, తమ్మి నాయుడు చెరువు, బోటువాని చెరువు, పాత్రుడు గారి కోనేరు, కొత్తచెరువు, గోప సాగరం తదితర చెరువులు దాదాపు ఆక్రమణకు గురయ్యాయన్నారు. వీటితోపాటు పట్టణంతో పాటు నలదిక్కులా ఉన్న ప్రభుత్వ స్థలాలు కూడా కబ్జాకు గురయ్యాయన్నారు. కాబట్టి వాటికి సర్వే చేయించి ఆక్రమణలను బుల్డోజర్ తో తొలగించాలన్నారు. పనిగట్టుకొని ఒకరిద్దరివి తొలగించడం సరికాదని, అదేపనిగా అందరి కబ్జాలను తొలగించాలన్నారు. పక్షపాత ధోరణి లేకుండా అందరి ఆక్రమణలను తొలగించాలన్నారు. ముందు చెరువుల్లో నిర్మితమైనట్లు ఆరోపణలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, రెవెన్యూ సిబ్బంది భవనాలు తొలగించాలన్నారు. కళ్ళ ముందే ఆక్రమణలు జరుగుతున్న పట్టీ పట్టనట్లు వ్యవహరించే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. చిత్తశుద్ధితో రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పార్వతీపురంలోని చెరువులు, గెడ్డలు, ప్రభుత్వ స్థలాలను రక్షించాలని కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

## ప్రతి ఒక్కరికి ఇంగ్లీష్ భాష ఎంతో ఉపయోగకరం







- ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే లో
- ఎంఈఓ-2 జగదీశ్వరి.

**వంగర. పెన్ పవర్ఏప్రిల్ 23.** ప్రతి ఒక్కరికి ఇంగ్లీష్ భాష ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి -2 ఖండాపు. జగదీశ్వరీ అన్నారు. అరసాడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో బుధవారంఏర్పాటుచేసిన 'ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ 2 జగదీశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఇంగ్లీష్ భాష లేకుండా మనుగడు సాధ్యం కాదన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్ భాష నైపుణ్యం సాధించడం వల్ల జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చునని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ఇంగ్లీష్ భాష పై మంచి పట్టు సాధించగలిగితే మంచి స్థాయిలో ఉంటారని జగదీశ్వరి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్కూల్లో ఇంగ్లీష్ భాష పట్ల ఏర్పాటుచేసిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ-2 జగదీశ్వరీ బహుమతులు అందజేశారు. అనంతరం అరసాడ హై స్కూల్ ఇంగ్లీష్ మాస్టర్ వర్రి.దాలయ్యకు శాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు మరియు మహిళా సంఘ సభ్యులు ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





**వంగర పెన్ పవర్ ఏప్రిల్ 23:** వంగర మండలం లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ బోర్డు అఫ్ డైరెక్టర్ సభ్యులతో ఏరియా కోఆర్డినేటర్ ఏ. చిరంజీవి బుధవారంసమావేశం నిర్వహించారు.

%ఖీూ% రైతులకు కూరగాయలు మరియు పువ్వులు పండించుటకు షేడ్ నెట్ లు నిర్మించుకొనుటకు ఆసక్తి ఉన్న రైతులను గుర్తించాలని

షేడ్ నెట్ యూనిట్ విలువ రూ.3,22,798/- లు ఈ మొత్తం లో 50 శాతం ఉద్యానవనం శాఖ ద్వారా సబ్సిడీ, లభిస్తుందని. మిగిలిన మొత్తం లోన్ ద్వారా అందించడం జరుగుతుంది.అని ఆయన అన్నారు. ఈ యూనిటీ సంబంధించి 80/ 85 అడుగులు నీటి సదుపాయము కలిగి ఉన్న భూమి

ఉండాలని. ఈ యూనిట్ మంజూరు కొరకు ముందుగా భూసార మరియు నీటి పరీక్ష లుచేయించా

లని.అదేవిధంగా 10 సెంట్లు వ్యవసాయ భూమి, కరెంట్, నీళ్లు, బోర్ ఉన్న రైతులకు సర్క్యూలెటరీ అక్వా కల్చర్ సిస్టమ్ ద్వారా చేపలు పెంపకం చేయుటకు గుర్తించిన రైతులకు ఈ యూనిట్ కొరకు రూ. 4,50,000/- లు బ్యాంకు మరియు స్త్రీ నిధి ద్వారా ఋణం అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ పద్దతిలో ఒకే సంవత్సరం లో 3 పంటల దిగుబడి చేసే అవకాశం

ఉంటుందనిసంఘం సభ్యులు పెరటి కోళ్లు పెంచుకొనుటకు క్లస్టర్ స్థాయిలో ఆసక్తి ఉన్న సంఘం సభ్యులకు మదర్ పౌల్ట్రీ యూనిట్ లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకొవడం జరుగుతుంది.అని ఆయన అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సభ్యులకు అవసరమైనప్పుడు మాత్రమే ఆదాయభివృద్ధి కార్యక్రమాలు పెంపొందించికోవడానికి రుణాలు అందించడానికి సంఘం లో ఉన్న ప్రతీ సభ్యులతో చర్చించి ప్రణాళికలు తయారు చేయడం

సమానంగా పంచుకొనే విధానికి స్వస్తి చెప్పి ఇకపై సభ్యుల అవసరాల ప్రాతిపదికను రుణాలు మంజూరు చేయడం, తీసుకున్న రుణాలుతో తప్పనిసరిగా జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీస

## పేద ఇంటిలో విరిసిన విద్యా కుసుమాలు.

- హుకుంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు. మండల ఫస్ట్. మరియు ద్వితీయ స్థానాలు. గూడ. పాఠశాల విద్యార్థిని మండల మూడో స్థానాన్ని సాధించారు.
- విద్యార్థులు అభినందించిన. ఉపాధ్యాయ సిబ్బంది.



**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 23.** రాష్ట్రంలో 2025 పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదల కాగా హుకుంపేట మండలం లో. మొత్తం 16 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి దీనిలో ట్రైబుల్ వెల్ఫేర్ కస్తూర్బా పాఠశాలలో కూడా కలిపి.

మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించగా మొత్తం విద్యార్థులు 644 మంది పరీక్షలకు. హాజరయ్యారు. కేవలం 167 మంది మాత్రమే ఉత్తీర్ణత. సాధించారు. మండల మొత్తంలొ 447 మంది విద్యార్థులు పది పరీక్షలు తప్పారు. హుకుంపేట ప్రభుత్వ పాఠశాలలో 72 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 14 మంది ఉత్తీర్ణత. అయ్యారు. హుకుంపేట.ప్రభుత్వ పాఠశాలకు. చెందిన.

సప్ప త్రీ భువనేశ్వరి 600 మార్కులు గాను 446 మార్కులను సాధించి మండల ఫస్ట్ గా. అదే పాఠశాల చెందిన. చీకటి ఈశ్వరరావు 600 మార్కులు గాను. 45 మార్కులు సాధించి. మండల రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జి టి డబ్ల్యూ. బాలికలు గూడ పాఠశాలకు చెందిన వంతల మేరీ. 600 మార్పులకు గాను 448 మార్కులు సాధించి మండల మూడవ స్థానాన్ని. సాధించుకున్నారు.

అలాగే జి. టి. డబ్ల్యూ. బాలుర 1 పాఠశాలలో. 45 మంది విద్యార్థులు పరీక్ష రాయిగా పదిమంది విద్యార్థులు ఉత్తీర్ణత అయ్యారు . గొల్లూరి వంశీ 600 మార్కులు గాను 367 మార్కులను సాధించి

జి. టి.డబ్ల్యు.1 పాఠశాలలో మొదటి స్థానాన్ని సాధించారు. డుంబేరి. తరుణ్ 6 మార్పులకు గాను 361 మార్కులను సాధించి రెండవ స్థానంలో ఉన్నారు.

జి.టి. డబ్ల్యూ.2 ఆసమ పాఠశాలలో 41 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 18 మంది విద్యార్థులు పాస్ అయ్యారు కొర్ర కృష్ణ 600 మార్కులకు గాను 394 మార్కులు సాధించి ఆ పాఠశాల మొదటి స్థానంలో ఉన్నారు. సోకిలి నాగేంద్ర 600 మార్కులకు గాను 393 మార్కులు సాధించి రెండవ స్థానంలో ఉన్నారు.

అలాగే హుకుంపేట కస్తూరిబా పాఠశాలలో 38 మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొనగా కేవలం ఎనిమిది మంది ఉత్తీర్ణత సాధించారు. శ్రీధరి శ్రావణి. 600 మార్కులకు గాను 357 మార్కులను సాధించి ఆ పాఠశాలలో మొదటి స్థానంలో ఉన్నారు .





ఈర్గుల. ఒలివ 600 మార్కులకు గాను 327 మార్కును సాధించి కస్తూర్బా హుకుంపేట పాఠశాలకు రెండవ స్థానంలో నిలిచారు.

అని ఎంఈఓ చెల్లయ్య ఎంఈఓ 2 ఈశ్వరరావు తెలిపారు అయితే విద్యార్థుల తల్లిదండ్రులందరూ వ్యవసాయ కూలీలని. సెలవు దినాల్లో విద్యార్థులు. వ్యవసాయ పనులు చేసుకుంటూ. కూడా వారు మంచి ఫలితాలు సాధించారు. ఆయన అన్నారు అలాగే మండల మొదటి స్థానం సాధించిన సప్ప త్రీ భువనేశ్వరికు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. సువర్ణ రాజు. మరియు పాఠశాల ఉపాధ్యాయులు. మరియు ఎంఈఓ చెల్లయ్య ఎంఈఓ 2 ఈశ్వరరావు అభినందనలు. తెలియజేశారు.

# రెవెన్యూ సమస్యలపై సర్వసభ్య సమావేశంలో రగడ






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 23:** గూడెం కొత్తవీధి మండల రెవెన్యూ సమస్యలపై అధికారులు, సభ్యుల మధ్య రగడ చోటుచేసుకుంది. జీకేవీధిలో ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వశాఖల ప్రగతి నివేదికలు తెలియజేస్తున్న సమయంలో తహసిల్దార్ టి. రామకృష్ణ అడవులను పోడు వ్యవసాయం కోసం నరికేస్తున్నారని దీనిపై కలెక్టర్ సీరియస్ అవుతున్నారని అలాంటి వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. దీనిపై స్పందించిన గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు అంపురంగి బుజ్జిబాబు పోడు సమస్యపై గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి గిరిజనులకు అవగాహన కల్పించాలని అలా కాకుండా కేసులు నమోదు చేసుకుంటూ పోతే తిరుగుబాటు ఎదురవుతుందన్నారు. అదే కలెక్టర్ 1/70 చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని ప్రకటనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారని అయితే ఎంతవరకు చట్టాన్ని అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాల్లో అనాధికారికంగా పక్కా నిర్మాణాలు చేపడుతున్నారని వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని, చాపరాతిపాలెం, డొకులూరు వంటి ప్రాంతాల్లో లేటరైట్ క్వారీల తవ్వకాలకు ప్రజల ఆమోదం లేకుండా అనుమతులు ఎలా ఇస్తున్నారని, మ్యూటేషన్లు ఎన్ని వచ్చాయి ఎన్ని పరిష్కరించారని ప్రశ్నించారు. వీటన్నింటిపై తహసిల్దార్ సమాధానం అందించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించాలన్నారు. మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శివరత్నం, ఉప ఎంపీపీలు ఆనందరావు, దేముడు, కో ఆప్షన్ సభ్యుడు దాహుద్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డీ పాపారావు, పాలనాధికారి ఇమ్మానుయేల్, ఎంపీటీసీలు, సర్పంచ్లు పాల్గొన్నారు.

## చింతపల్లి మండలం 10 తరగతి ఫలితాలు 18%88 శాతం

## ఆశ్రమ పాఠశాలలో దిగజారిన పరీక్షా ఫలితాల ఉత్తీర్ణత

మండల టాపర్ గా చింతపల్లి హైస్కూల్ విద్యార్థిని ఉల్లి గ్రాసి 528 మార్కులు





**చింతపల్లి పెన్ పవర్ఏప్రిల్ 23:** చింతపల్లి మండలంలో ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షల ఫలితాలు అట్టడుగు స్థాయికి చేరుకున్నాయి. కొన్ని సంవత్సరాలుగా పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపి ఎక్కువ ఉండడంతో ఫలితాలు బాగా వచ్చేవి ఈ సంవత్సరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పదవ తరగతి పరీక్షలు కేంద్రాలు పై మాస్ కాఫీ ప్రత్యేక దృష్టి పెట్టడంతో పరీక్ష ఫలితాలు పూర్తిగా దిగజారిపోయాయి, ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైనవిద్యఅందించకపోవడంతో విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలో మొత్తం 13పాఠశాలల్లో 662 మంది విద్యార్థినీ,విద్యార్థులు పరీక్షలు రాయగా కేవలం 125 మంది ఉత్తీర్ణత సాధించారు. 537మంది విద్యార్థినీ విద్యార్థులు పరిక్ష తప్పారు చింతపల్లి సెయింట్స్ హైస్కూల్ 58 విద్యార్థులు పరీక్ష రాయగా 48 మంది ఉత్తీర్ణులయ్యారు చింతపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని ఉల్లి గ్రాసి 528 మార్కులతో మండలంలో మొదటి స్థానం పాఠశాలల్లో ఒకొక్కరు జిల్లా పరిషత్ హైస్కూల్లో మొత్తం. 83 పరీక్షలు హాజరైతే12 మంది ఉత్తీర్ణత చింతపల్లి సిహెచ్ఏస్కూల్ 97 మంది హాజరు హాజరైతే 8 ఎనిమిది మంది ఉత్తీర్ణత చింతపల్లి బాయ్స్ 2 పాఠశాల నుంచి 44 మంది పరీక్షకు హాజరైతే కేవలం 5మంది, చింతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి 83మంది హాజరైతే కేవలం 19 మంది ఉత్తీర్ణులయ్యారు. వంగసార ఆశ్రమ పాఠశాల నుంచి60 మందికి 8 మంది ఉత్తీర్ణత పెద్ద బరడ ఆశ్రమపాఠశాల నుంచి 25మందికి 3 ఉత్తీర్ణత , లంబసింగి ఆశ్రమ పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) నుంచి 36మందికి 4గురు ఉత్తీర్ణత లంబసింగి బాలికల ఆశ్రమ పాఠశాల 36 మందికి 3గురు ఉత్తీర్ణత గవర్నమెంట్ హై స్కూల్ పాఠశాల 26 మందికి 4 గురు ఆరుగురు, తాజంగి కేజీబీవీ నుంచి 37మందికి 4గురు ఉత్తీర్ణత సాధించారు. జాజులపాలెం ఆశ్రమ పాఠశాల లోని 20 మందికి ఇద్దరు ఉత్తీర్ణత లోతుగడ్డ ఆశ్రమ పాఠశాల నుంచి 37మంది హాజరైతే 5మంది ఉత్తీర్ణత,. కొన్ని పాఠశాలలలో జీరో పర్సంటేజ్ రావటంతో

మండలంలో వివిధ పాఠశాలలో వచ్చిన విద్యార్థులు మార్కులు సి ఏ హెచ్ ఆశ్రమ పాఠశాల సోమల ఇలియా 445, చింతపల్లి బాయ్స్ 2 గిన్నెల భాను ప్రకాష్ 428, లంబసింగి ఆశ్రమ పాఠశాల ఇంగ్లీష్ మీడియం సాయికుమార్ 404 మార్కులు సాధించారు

## మండల టా పర్ గా కేజీ బీవీ విద్యార్థి ప్రథమ స్థానం.







**వంగర పెన్ పవర్ఏప్రిల్ 23** :2025 సంవత్సర పదో తరగతి ఫలితాలు లో
వంగర కస్తూరి బా బాలికల విద్యార్థిని 584
మార్కులు సాధించి 11 పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. మండలంలో శత శాతం ఫలితాలు వంగర కస్తూరీ బా బాలికల గురుకుల పాఠశాల,"వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూల్, ఆర్ సీ ఎం స్కూల్, జె కె గుమ్మడ హై స్కూళ్లలో విద్యార్థులు శాతం ఫలితాలు సాధించి జయకే
తనంఎగురవేసారు. అన్ని పాఠశాలలో
మహిళలే ప్రథమ స్థానంలో నిలవటం విశేషంగా చెప్పక తప్పదు. మండల కేంద్రంలో జెడ్పీ హెచ్ ఎస్ 98 శాతం, అరసాడ హై స్కూల్ విద్యార్థులు 96 శాతం, మద్దువలస బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు 97 శాతం, మ రు వాడ హై స్కూల్ 90 శాతం, ఉత్తీర్ణత సాధించారు. ఎం .సీతారాంపురం, కొప్పర హై స్కూల్లో విద్యార్థులు 89 శాతం ఫలితాలు సాధించారు.కోనంగిపాడు హై స్కూల్ విద్యార్థులు 84 శాతం విద్యార్థులు ఫలితాలు సాధించారు.ఈ 11 హై స్కూల్లో వంగర కేజీ బీవీ గురుకుల
పాఠశాల విద్యార్థి గొట్టాపు కుమారికి 584/600.మార్కులు సాధించి మండలంలో గల 11 ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో
ప్రథమ స్థానంలో నిలిచింది.రెండవ స్థానంలో
వంగర ఆర్.సి.యం పాఠశాలవిద్యార్థిని డి.ప్రణతి
రెండవ స్థానంలో నిలవగా,జెడ్పీ హెచ్ ఎస్
స్కూల్ వంగరవిద్యార్థిని బి.సౌమ్య 579 మార్కులు సాధించి తృతీయ స్థానంసంపాదించింది. తదుపరి నాల్గవ స్థానం
లో అరసాడ హైస్కూల్ విద్యార్థి ఏ.నవదీప్ 576
మార్కులు సాధించగావంగర
మాస్టర్ మైండ్స్ స్కూల్ విద్యార్థి ఎస్.జాహ్నవి 577
మార్కులు సంపాదించగా. కోణంగపాడు



హై స్కూల్ విద్యార్థి 573 మార్కులు సాధించిన పాఠశాల లో ప్రథమ స్థానం లో నిలిచింది.
మద్దువలస బి ఆర్ అంబేద్కర్ గురుకుల
కాలేజీ విద్యార్థిఎస్.నిహారిక 564 మార్కులు.
సాధించగా ఎం సీతారాంపురంరాంపురం హై
హై స్కూల్ విద్యార్థిని 565మార్కులు, కొప్పర జెడ్పీ హై స్కూల్ విద్యార్థిని కె.అమృత కు543 మార్కులు
మరువాడజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.సత్యనారాయణకు 524 మార్కులు సాధించినందుకు ఈ విద్యార్థులను ఆయా జెడ్పీ హై స్కూల్లో ప్రథమ స్థానం
లోనిలిచిన విద్యార్థులను హెచ్ ఎం లు తదితర
ఉపాద్యాయులు స్వీట్లుతినిపించి అభినందించారు
మండలంలో వివేక్ మాస్టర్ మైండ్స్ ప్రైవేట్ పాఠశాల నుంచి 46/46 శతశాతం ఫలితాలు సాధించినందుకు విద్యార్థులు కు ఉపాద్యాయ సిబ్బంది కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తూ గత 12 సంవత్సరాలుగా శతశాతం ఫలితాలు సాధించిఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలు లో మరో సారి శతశాతం ఫలితాలు సాదించి 500 మార్కులు దాటి 33 మంది విద్యార్థులు సాధించి సత్తా చాటారని తెలియ జేయుటకు సంతోషిస్తున్నామని స్కూల్ యాజమాన్యంతెలిపారు.

## జనసేన సభ్యత్వం కార్యకర్తల కుటుంబాలకు భరోసా

**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఏప్రెల్ 23 )** :నాల్గవ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నర్సీపట్నం కృష్ణాప్యాలెస్ లో జరిగింది. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ దేశ రాజకీయ పార్టీల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్యకర్తల కుటుంబాలకు భరోసా అందించేందుకే జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చారిత్రక కార్యక్రమం చేపట్టారని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వంతో కార్యకర్తలకు వారి కుటుంబాలకు భరోసా ఉంటుందని అన్నారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉండే విధంగా పవన్ కళ్యాణ్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ఈ సభ్యత్వ నమోదు ద్వారా ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన




కార్యకర్తల కుటుంబాలకు పరిహారంగా రూ.5లక్షలు చెక్కులను పార్టీ ద్వారా అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ సిబ్బందికు శిక్షణ కార్యక్రమం అత్యవసరం.

**గుమ్మలక్ష్మి పురం ఏప్రిల్ 23. పెన్ పవర్.** మలేరియా మందు పిచికారీ పై రీ ఒరియంటేషన్ శిక్షణ కార్యక్రమం.ఆరోగ్య శాఖ సిబ్బందికి ఈ శిక్షణ అత్యవసరమని. జిల్లా సహాయక మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమాన్ని. బుధవారం నాడు జిల్లా మలేరియా కన్సల్టెంట్ రామచంద్ర తో కలిసి మండలం లోగల మూడు పి.హెచ్.సీ.ల క్షేత్ర స్థాయి సిబ్బందికి ఈ సంవత్సరం జరగనున్న స్ప్రేయింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా. మలేరియా కన్సల్టెంట్ రామచంద్ర మాట్లాడుతూ.మలేరియా కేసులను నిరోధించాలంటే స్ప్రేయింగ్ శత శాతం జరిగేలా చూడటం అందరి బాధ్యత అని ఆయన అన్నారు. అలాగే మలేరియా కేసులు రాకుండా చూడాలి లేదా వచ్చిన కేసులకు సత్వర చికిత్స చేసి మలేరియా తగ్గేలా చూడాలని కోరారు. రానున్న మే నెలలో మొదటి విడత స్ప్రేయింగ్ ప్రారంభం అవుతుందని.మరియు జులై లో రెండవ విడత ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో మండలాభివృద్ధి అధికారి.సాల్మన్ రాజు. ఈ.ఓ.పి.ఆర్.డి ధర్మారావు.సబ్ యూనిట్ అధికారి.మోహన్ రావు. అప్పలనాయుడు. క్షేత్ర స్థాయి సిబ్బంది. మరియు తదితరులు పాల్గొన్నారు.



## పది లో 18 శాతంకే పరిమితం అయిన డుంబ్రిగూడ

**డుంబ్రిగూడ,పెన్ పవర్, ఏప్రిల్ 23:**-మండలం లోని గత నెలలో జరిగిన 10 వ తరగతి పరీక్షల్లో మండలం మొత్తం 12 ఆశ్రమా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు మొత్తం 572 మంది పరీక్షలు రాయగా 104 మంది ఉత్తీర్ణత సాధించారు.468 మంది ఫెయిల్ అయ్యారు. పాఠశాలల వారీగా వివరాలు సొవ్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల లో 24 మందికి 24 మంది ఫెయిల్ అయ్యారు. కిల్లోగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 32 మందికి 14 మంది, కిల్లొగుడ ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఆంగ్ల పాఠశాల లో 57 మందికి 19 మంది,అరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 42 మందికి 12 మంది,జముగూడ ఆశ్రమ బాలికల పాఠశాలలో 106 మందికి 21 మంది, కిల్లోగుడ బాలుర ఆశ్రమ పాఠశాలలో 52 మందికి 7 గురు, డుంబ్రిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 28 మందికి ఇద్దరు, డుంబ్రిగూడ బాలుర ఆశ్రమ ఉన్నత్త పాఠశాలలో 93 మందికి 5 గురు,గుంటసీమ ఆశ్రమ ఉన్నత పాఠశాల లో 22 మంది పరీక్షలు రాయగా ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. నంది వలస బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 23 మంది పరీక్షలు రాయగా ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. కించమండ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 34 మంది విద్యార్థులకు ఐదుగురు మాత్రమే పాసయ్యారు. ఈ రకంగ డుంబ్రిగూడ మండలం మొత్తంగా 18 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా అల్లూరి జిల్లా 47 శాతంతో ఆఖరి స్థానములో నిలిచింది.

## గూడెం కొత్తవీధి మండలంలో దిగజారిన పదో తరగతి ఫలితాలు

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో పదో తరగతి పరీక్షల ఫలితాలు అట్టడుగు స్థాయికి చేరుకున్నాయి.గూడెం కొత్తవీధి మండలంలో మొత్తం 15 పాఠశాలల్లో 739 మంది విద్యార్థినీ,విద్యార్థులు పరీక్షలు రాయగా కేవలం 139 మంది ఉత్తీర్ణత సాధించారు.600 మంది విద్యార్థినీ విద్యార్థులు పరిక్ష తప్పారు.అందులో దారకొండ, జర్రెల బాలుర, సీలేరు బాలికల సంక్షేమ పాఠశాలలు సున్నాశాతం ఉత్తీర్ణత సాధించాయి. పెదవలస, గూడెంకొలనీ బాలుర పాఠశాలల్లో ఒకొక్కరు మాత్రమే ఉత్తీర్ణత సాధించాయి. రింతాడ బాలికల పాఠశాల నుంచి 140 మంది పరీక్షకు హాజరైతే కేవలం 23 మంది, జీకేవీధి బాలికల పాఠశాల నుంచి 90 మంది హాజరైతే కేవలం 9 మందే ఉత్తీర్ణులయ్యారు. సప్పర్ల పాఠశాల నుంచి 27 మందికి ముగ్గురు, ఆర్వీనగర్ బాలికల పాఠశాల నుంచి 50 మందికి నలుగురు, సీలేరు బాలుర పాఠశాల నుంచి 63 మందికి 9, సీలేరు జడ్పీ పాఠశాల నుంచి 33 మందికి ఆరుగురు, కేజీబీవీ నుంచి 38 మందికి నలుగురు ఉత్తీర్ణత సాధించారు. ఆర్.వి.నగర్ లోని శాంతిసాధన పాఠశాల నుంచి 81 మంది హాజరైతే 60 మంది, సీలేరు డీఏవీ పాఠశాల నుంచి 19 మందికి 16 మంది ఉత్తీర్ణులయ్యారు. కొన్ని పాఠశాలలలో జీరో పర్సంటేజ్ రావటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఏబులం నూకాలమ్మ వీధిలో నీటి పథకం ప్రారంభం

- తాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యం
- జడ్పీటీసీ శివరత్నం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 23:**మండలం లో తాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని గూడెం కొత్త వీధి జడ్పీటీసీ కిముడు శివరత్నం అన్నారు.జడ్పీ నిధులతో మండలంలోని ఏబులం నూకలమ్మవీధిలో నిర్మించిన మంచినీటి పథకాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీటి సమస్యలు ఉన్న గ్రామాలకు నీటి పథకాల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. దశలవారీగా అన్ని గ్రామలకు నీటి సమస్య తొలగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి లక్ష్మి, ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్, దామనాపల్లి ఎంపీటీసీ భీమరాజు, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

## మద్యపానం ఆరోగ్యానికి హానికరమని నాటిక రూపంలో తెలియజేసిన మద్దువలస స్కూల్ విద్యార్థిని విద్యార్థులు







**వంగర పెన్ పవర్ ఏప్రిల్ 23 :** మద్దువలస ఎంపియుపి పాఠశాల వార్షిక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మద్యపానం ఆరోగ్యానికి హానికరం అనే పోస్టర్ ను వంగర మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మరియు వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముద్దాడ రవణమ్మ చేతుల మీదుగా విడుదల చేశారు.
మద్యపానం చేయటం వలన కుటుంబాలు ఎటువంటి అనర్థాలకు లోనై వారి జీవితాలు పై ప్రభావం ఏ విధంగా చూపిస్తుందో అందరికీ అర్థమయ్యేటట్టుగా విద్యార్థిని విద్యార్థులచే నాటక ప్రదర్శన జరిపి. ఈ నాటకం ద్వారా సమాజంలో కొద్ది మార్పు కొరకై విద్యార్థులు తమ నైపుణ్యంతో నాటకంను కడు రమ్యంగా ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూమద్యపానానికి లోనైన కుటుంబాలు రోజురోజుకీ వారి స్థితి ఏ విధంగా మారిపోతుందో మద్యపానం మానేసిన తర్వాత వారి కుటుంబ పరిస్థితి ఏ విధంగా మెరుగు అవుతుందో తెలిసే విధంగా ప్రసంగించారు
ఇదివరలో ఇపాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులందరికీ వంగర మండల విద్యాశాఖ అధికారి చేతులమీదుగా సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ఇదివరకు ఈ స్కూల్లో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదిలో శత్తాచాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు..

- జిల్లా ద్వితీయ స్థానంలో జడ్పీ హెచ్ ఎస్ స్కూల్ కురుపాం విద్యార్థిని రిషిత591/600





**కురుపాం: పెన్ పవర్, ఏప్రిల్ -24:**పదవతరగతి పరీక్షా ఫలితాలు లో మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి శత్తాచాటారు. బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కురుపాం మండలం లో 656 మంది విద్యార్థులు కు గాను 607 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 49 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కురుపాం లో మర్రాపు రిషిత 591 మార్కులతో పాలకొండ డివిజన్ లో ప్రథమ స్థానం లో నిలిచింది మండలం లో 583 మార్కులు తో పొన్నాడ ఈశ్వరప్రసాద్ ద్వితీయ స్థానం మరియు 580 మార్కులు తో మెరగల శశిశ్రీ తృతీయ స్థానంలో నిలిచింది. ఎంఈఓలు ఎన్.సత్యనారాయణ, రాధాకృష్ణ, ప్రధానోపాధ్యాయులు టి.శంకర్రావు అభినందించారు. అలాగే గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నీలకంఠ పురం బాలురు,బాలికల మరియు ధర్మలక్ష్మీ పురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ,మొండెంఖల్లు ,పొడి ఆశ్రమ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాదించారు. ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులు కు అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఒడిస్సా రాష్ట్ర సరిహద్దుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు..

- 7,700 లీ. బెల్లపు ఊట, 360 లీ. నాటు సారా ధ్వంసం..
- 3వేల కేజీల ఇప్పపువ్వు, 2,400 కిలోల నల్ల బెల్లం, 3,900 కిలోల అమోనియం స్వాధీనం..
- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.శ్రీనాథుడు..







**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 23 :** ఒడిస్సా రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన సందుబడి, తుంబాలిభాయ్, పనుసత్ర గ్రామాల్లో విస్తృత దాడులు జరిపి 7,700 లీ. బెల్లపు ఊట, 360 లీ. నాటు సారా ను గుర్తించి ధ్వంసం చేయడం జరిగిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.శ్రీనాథుడు తెలిపారు. అలాగే 3వేల కేజీల ఇప్పపువ్వు, 2,400 కిలోల నల్ల బెల్లం, 3,900 కిలోల అమోనియంను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.
ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్, డైరక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ రాహుల్ దేశ్ శర్మ ఆదేశాల మేరకు
పార్వతీపురం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో విజయనగరం %ట% ఒడిషా రాష్ట్ర ఎక్సైజ్ సిబ్బంది, కురుపాం, జి.ఎల్.పురం పోలీస్ సిబ్బంది సహకారంతో విస్తృత దాడులు జరిపినట్లు తెలిపారు. బెల్లం ఊట, నాటు సారా, ఇప్పపువ్వు,నల్ల బెల్లం, అమోనియంతో పాటు ఇద్దరు వ్యక్తులపై రెండు కేసులను నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. డ్రోన్ కెమెరాను ఉపయోగించి సారా తయారీ కేంద్రాలను గుర్తించి, దాడి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల్లో కురుపాం, సీతానగరం, సాలూరు, విజయనగరం ఇ.ఎస్.టి. ఎఫ్, సాలూరు మొబైల్ పార్టీ, ఇ.ఎస్. టి.ఎఫ్ పార్వతీపురం మన్యం అధికారులు, సిబ్బంది, ఒడిషా ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం

పోలవరం ప్రాజెక్ట్ బహుళ ప్రయోజనాలు




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :**జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ 2027 డిసెంబ ర్ నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం. పోలవ రం ప్రాజెక్ట్ బహుళ ప్రయోజనాలు, నదుల అను సంధానం నెరవేరాలంటే 45.72 మీటర్ల దగ్గర ప్రాజెక్ట్ కట్టాలి.నిర్వాసితుల పరిహారం పూర్తి చేసే వరకు 41.72 దగ్గర కాంటూరుకు పనులు పూర్తి చేస్తాం.వైసీపీ ప్రభుత్వం పోలవరం ను గాలికి వదిలేసిన కారణంగా డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే ఇప్పుడు 900 కోట్లతో నిర్మించాల్సి వస్తోంది.జగన్ హయాంలో పోలవరం నిర్వాసి తులకు ఒక్క రూపాయి కూడా అందలేదు. ఉత్త రాంధ్ర ప్రయోజనాలు కోసం పోలవరం ఏడవ కాలువ నిర్మిస్తున్నాము.వైసీపీ ప్రభుత్వం నీటి పారుదల శాఖ ను విధ్వంసం చేసింది.గత వైసీ పీ ప్రభుత్వం నిర్వాకంతో ఏ సాగునీటి కాలువ చూసిన అద్వాన్న స్థితిలో కనిపిస్తుంది.రాష్ట్ర విభజన సమయంలో కంటే వైసీపీ పాలనలో ఏపీ కి ఎక్కువ నష్టం జరిగింది.ఋషికొండ వైట్ ఏలిఫెంట్ మాదిరిగా ఉంది.ఋషికొండ భవనా లు వినియోగంపై ఆలోచన చేస్తున్నాము. ఋషి కొండ ప్యాలెస్ కు ఖర్చు పెట్టిన డబ్బులు తో 25 వేల మంది పేదలకు ఇల్లు నిర్మాణం చేయవ చ్చు.వైసీపీ ప్రభుత్వంలో నీటిపారుదల 30 వేల కోట్లు కేటాయించి 20 వేళా కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు.కూటమి అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలో నీటిపారుదల శాఖ కు 35 వేల కోట్లు కేయించింది.వైసీపీ ప్రభుత్వ అలసత్వం తో 50 వేల కోట్లు ఆదాయం ఉత్తరాంధ్ర రైతులు కోల్పోయారు.వైసీపీ ప్రభుత్వంలో అడుగడుగు నా మోసాలు జరిగాయి.

ఈ సమావేశంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి , శాసనమం డలి విప్ వేపాడ చిరంజీవిరావు , రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ సీతం రాజు సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు

## సామాన్యులను సైతం ప్రధానమంత్రులను చేసిన భాజాపా





### ప్రపంచ దేశాలకు విశ్వగురుగా భారత్
### సామాన్యులను గుర్తించేది భాజాపానే
### ఆత్మీయ సమ్మేళనంలో సోము వీర్రాజు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 22 :**ప్రపంచ దేశాలకు భారతీయ జీవన విధానం ఆదర్శనీయంగా నిలుస్తుందని భవిష్యత్తులో ఆయా దేశాలకు విశ్వగురుగా మార్గదర్శకం చేసే రోజు దగ్గరలోనే ఉందని భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. మంగళవారం రాత్రి దసపల్లాలో భాజాపా నాయకులు జనపరెడ్డి పృద్వీరాజ్ ఆద్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో సోము ముఖ్య అతిధాగా పాల్గొని మాట్లాడా రు. ప్రస్తుతం ప్రధాని మోదీ హయాంలో దేశం అన్ని రంగాల్లోనూ పూర్తిగా పురోగాభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచంలోని అన్ని దేశా ల్లో కూడా భారతీయులు ఎంతో ఉన్నత స్థాయి ల్లో ఉన్నారని ఆయా దేశాల్లో కూడా అభివృద్ధికి తోడ్పాటునందించడంలోనూ ఎంతో అగ్రగామి గా ఉన్నట్లు చెప్పారు. భారతదేశం ఏ ఒక్క దేశం తోనూ విభేదాలు పెంచుకోదని అందరితోనూ సామరస్య పూర్వకంగా ముందుకు సాగే విధాన మే ఏకైక లక్ష్యమన్నారు. సామాన్యులను సైతం ప్రధానమంత్రులను చేసిన గొప్పతనం భాజాపా కే చెందుతుందన్నారు. ఆ కోవలోనే ప్రధాని వాజపేయి ముందు వరుసులో నిలువగా ఛాయ్ వాలాను ప్రధాని చేసిన అంశంలో భారతీయులు ఎంతో గొప్పవారన్నారు. ఈ దేశంలో 50 ఏళ్లు పాటు ఒక పార్టీ పరిపాలన సాగించిందని అయితే వారు పూర్తిగా దేశాన్ని చెడగొట్టారని తాను అనబోనని అయితే అభివృద్ధి మాత్రం చేయలేకపోయారన్నారు. భాజాపా హయాంలో ఈ దేశ ప్రజలు అందించిన సహకారంతో అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. తాను సామాన్య కార్యకర్త నుంచి పార్టీ నిర్దేశిం చిన విధంగా ముందుకు సాగానన్నారు. తనకు పలు సందర్భాల్లో పార్టీ ప్రోత్సహించడం జరిగిం దన్నారు. ఒకప్పుడు ఢిల్లీలో చక్రం తిప్పి రాజకీ యాలను శాసించిన బొలిశెట్టి సత్యనారాయణ నేడు విశాఖలో మాత్రం రాజకీయాలు చేయలేక పోతున్నారని చలోక్తి విసిరారు. అంతేకాకుండా బొలిశెట్టి పది మందికి ఆదర్శప్రాయులుగా నిలి చే గొప్ప వ్యక్తి అని సోము వీర్రాజు అభివర్ణిం చారు. ఈ సందర్భంగా సోము వీర్రాజును పార్టీలకతీతంగా ఘనంగా సత్కరించారు. రెండోసారి ఎమ్మెల్సీ పదవి వరించిన నేపథ్యంలో ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు వక్తలంతా చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య నారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణ గల కార్య కర్తగా ,సామాన్య ప్రజలకు నిరంతరం అందుబా టులో ఉండే నేతగా సోము వీర్రాజు పేరు ప్రతిష్ట లు సంపాదించారన్నారు. అటువంటి వ్యక్తిని సత్కరించుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పలు పార్టీలు, సం ఘాలకు చెందిన నేతలు సత్యారావు మాష్టారు, ఆకుల చంద్రశేఖర్, కోరాడ రాజబాబు, పసుపు లేటి ఉషాకిరణ్, పివిఆర్,కెఎన్ ఆర్, నేవల్ డాక్ యార్డ్ కేటిబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, అద్యక్షులు బత్తుల చిరంజీవి, గుడివాడ అమ్మన్న, ఎండాల్ అశోక్ కుమార్, రాగాల కిషోర్ తదితరులంతా పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రవాద దాడిపై స్పందించిన -విశాఖ ఎం.పీ.భరత్



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని విశాఖపట్నం ఎంపీ ఎం. శ్రీభరత్ తీవ్రంగా ఖండించారు. అమాయక ప్రజలపై ఇలా దాడి చేయడం అమానుషమని, ఈ విధమైన హింసను ఏ రూపంలోనూ అంగీ కరించలేమని ఆయన అన్నారు.ఈ దాడిలో పాండురంగపురం, విశాఖపట్నంకు చెందిన జెఎస్ చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయిన ట్టు తెలిసి ఎంతో బాధ కలిగిందని ఎంపీ తెలి పారు."ఈ సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా ను. ఈ బాధను తట్టుకునే శక్తిని పొందాలని ఆ దేవుణ్ణి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. గా యపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థి స్తున్నాను" అని ఆయన అన్నారు.ఇటువంటి ఉగ్రవాద చర్యలకు సమాజంలో చోటు ఉండద ని, దేశభద్రత కోసం ప్రభుత్వం దృఢంగా స్పందించాలన్నారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ జనసేన పార్టీ జెండా అవనతం

**విశాఖపట్నం, ఏప్రిల్ 23 (పెన్ పవర్):**
జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ జనసేన పార్టీ నగర కార్యాలయంలో బుధవారం పార్టీ జెండాను అవనతం చేశారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జనసేన పార్టీ నగర అధ్యక్షుడు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఈ దాడిలో అమాయకులైన 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం హృదయవిదారకమైన విషయం. అమాయకులపై జరిగే దాడులు అగమనీయమైనవి. ఉగ్రవాదంపై దేశం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది" అని చెప్పారు.
ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త బోలిశెట్టి సత్యనారాయణ, ఈస్ట్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్, శివ ప్రసాద్ రెడ్డి (సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్), కార్పొరేటర్లు బేశెట్టి వసంత లక్ష్మి, కందుల నాగరాజు, మహమ్మద్ షాదిక్, దల్లి గోవింద్ రెడ్డి, పీతల మూర్తి యాదవ్, ఉష శ్రీ, మేరీ జోన్స్, మహిళ కోఆర్డినేటర్ సారని దేవి, జనసేన పార్టీ ప్రముఖులు గోపి కృష్ణ, నారా నాగేశ్వరరావు, కోసూరి శ్రీనివాస్, శ్రీనివాస్ పట్నాయక్, సత్యనారాయణ, మర్రివేముల శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.
జనసేన వార్డు అధ్యక్షులు, విభాగాల నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తులు ర్యాలీ

మృతుల ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తు లుతో నివాళి




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :**వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీవీఎం సీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని ఖండి స్తూ చనిపోయిన వారికి ఆత్మలకు శాంతి కలగా లని కొవ్వొత్తులు ర్యాలీ తో నివాళి అర్పించడం జరిగింది.ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన విశాఖకు చెందిన చంద్ర మౌళి కుటుంబ సభ్యుల కు సంతాపం తెలియజేయటం జరిగింది ఈకార్యక్రమంలో మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్య క్షులు గుడివాడ అమర్నాథ్ మాజీఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు,రాష్ట్ర ,మాజీ జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ,జీవీఎంసీ కార్పొరేటర్ , రాష్ట్ర పార్టీ కార్యవర్గం సభ్యులు నగర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,రాష్ట్ర అను బంధ విభాగాల కమిటీ సభ్యులు ,మాజీ రాష్ట్ర జిల్లా వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ ,వార్డు అధ్య క్షులు,ముఖ్య నాయకులు ,సీనియర్ నాయ కులు ఇతర ప్రజా ప్రతినిధులు తో కలసి పాల్గొ న్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మ హిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి

# అన్నదానానికి "వాసుపల్లి" రూ.5000 విరాళం

### కృతజ్ఞతలు తెలియజేసిన కమిటీ సభ్యులు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :**దక్షిణ నియోజకవర్గం 39 వ వార్డు కన్వరి బెల్ట్ వద్ద గల శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించనున్న అన్నదానానికి మాజీ ఎమ్మె ల్యే, దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 విరాళం అందజేశా రు. ఆశీలమెట్ట కార్యాలయంలో కమిటీ సభ్యు లకు సొంత నిధులతో నగదును అందజేశారు. దక్షిణ నియోజకవర్గంలో జరిగే సేవా కార్యక్రమా లకు ముందుండే వాసుపల్లి గణేష్ కుమార్ భక్తులకు అందించనున్న ప్రసాదానికి విరాళం ఇవ్వడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లా డుతూ అన్ని దానాల్లో అన్నదానం ప్రధానమైన దని, బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలని, ఆకలి చావుల లేని సమాజం కావాలన్నారు. సమస మాజ స్థాపన నిర్మాణానికి అంబేద్కర్ చూపిన బాటలో వైసిపి నడుస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పీ ఎ రావు, గంగరాజు, నాయుడు, నర్సింగ్ రావు, రేఖ నాయుడు, సత్యవమ్మ, మాధురి, రమణ మ్మ, రామలక్ష్మి, వై. జయ లక్ష్మి, జే శ్రీను, గనగళ్ల రామరాజు, వాసు పాల్గొన్నారు .



# కనక దుర్గమ్మ ఆలయ ప్రారంభోత్సవం లో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 23:**చోడవరం మండలం మైచర్ల పాలెం గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయ ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, గ్రామ సర్పంచ్ బూరె కనక నరసింహం, మైచర్ల. కనక రాజు గ్రామ ప్రజలు 12 గంటల నుంచి అన్నసమా రాధన కార్యక్రమం లో పాల్గున్నారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలదే హవ



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 23:**పదో తరగతి ఫలితాల్లో మండల విద్యశాఖ అధికారి కే. సింహాచలం తెలిపిన వివరాలు ప్రకారం ప్రభుత్వ పాఠశాల నుంచి పరీక్షకు హాజరైన విద్యార్థుల యొక్క మండల ఉత్తీర్ణత శాతం 92 % సాధించారాని పేర్కొన్నారు. బాలిక ఉన్నంత పాఠశాలలో చదువుతున్న ఎ. రామ గాయత్రీ అత్యధికముగా 600 గాను 590 మార్కులు సాధించి ప్రధమ స్థానం లో నిలిచారు. అలాగే అదే పాఠశాలలో సిహెచ్. కీర్తి 588 మర్క్స్ సాధించి రెండవా స్థానం లో నిలిచింది, లష్మిపురం పాఠశాలలో 587 మార్కులు, జన్నవరం లో అత్యధికంగా 585,జ్యోతిరావు పూలె ఉన్నత పాఠశాలలో 585 మార్కులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యధికముగా 537 మార్కులు, లక్కవరం పాఠశాలలో 555 మార్కులు, దుడ్డుపాలెం పాఠశాలలో 551,గౌరీపట్నం పాఠశాలలో 437మార్కులు కస్తూరిబా పాఠశాలలో అత్యధికంగా 556 మార్కులు సాధించారాని మండల విద్యాశాఖా అధికారి పేర్కొన్నారు

## వై సి పి నాయకుడికి ఘన నివాళి



**గాజువాక :పెన్ పవర్ , ఏప్రిల్ 23** స్టీల్ ప్లాంట్ ఉద్యోగి గా పదవి భాధ్యతలు చక్కగా నెరవేరుస్తూ , వైస్సార్సీపీ. లో మంచి నాయకుడుగా పేరు సంపాదించిన బలిరెడ్డి. పెంటయ్య కాలం చేయడం పార్టీ కి తీరని లోటు అని పలువురు నాయకులు వ్యాఖ్యానించారు .

జీవీఎంసీ 86 ,87 వార్డు వైస్సార్సీపీ నాయకుడు తాలూకా సంస్మరణ కణితి కాలనీలో నిర్వహించారు .సంస్కరణ సభలో పాల్గొన్న వైస్సార్సీపీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఘన నివాళ్ళు అర్పించారు .

వైఎస్ఆర్సీపీ 87 వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్, గాజువాక బి. సి. సెల్ ప్రెసిడెంట్ చిత్రాడ. వెంకటరమణ,ముద్దపు. దామోదరరావు, ఇల్లపు. రాము, గాలి. ఆనంద్, పట్నాయక్,గెద్దాడ. నాగరాజు, పి. రమణ, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సంతాపము తెలిపారు .

## బీసీ హాస్టల్ విద్యార్థులు సత శాతం పాస్

**పద్మనాభం. పెన్ పవర్ ఏప్రిల్ 23 :** మండలంలోని 2024-25 విద్యా సంవత్స రంలో 10వ తరగతి పరీక్ష రాసిన పద్మనాభం మండలంలో వెనుకబడిన తరగతుల బీసీ హాస్టల్ విద్యార్థులు 45 మందికి 45 మంది ఉత్తీనిత సాధించారు. దీనిలో భాగంగా రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న బాలికల బిసి వెల్ఫేర్ హాస్టల్ కు చెందిన 11 మంది బాలికలకు 11 మంది కాగా ఎస్ తేజేశ్వరి 516 మార్కులు బి పూజిత 487 మార్కులు సాధించారు అని హాస్టల్ నిర్వాహక రాలు ఎం షర్మిళాదేవి బుధవారం తెలిపారు.

పద్మనాభం బీసీ బాలుర విద్యార్థుల 14 మందికి 14 మంది పాస్ కాగా బి యశ్వంత్ 4 93 ఎస్ రమణ 48 మార్కులు సాధించాలని బీసీ హాస్టల్ నిర్వాహకులు ధనరాజ్ తెలిపారు. అనంతవరం గ్రామంలో ఉన్న బీసీ బాలురు వస్తి గృహం సృజన 20 మంది విద్యార్థులకు 20 మంది పాస్ ఎం శ్రీనివాసరావు 553 మార్కులు ఎల్ యశ్వంత్ 545 మార్కులు సాధించారని తెలిపారు.

# పంటలకు ధ్రువీకరణతోనే రైతుకు ప్రయోజనం.





**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 23. పెన్ పవర్.**రైన్ ఫారెస్ట్ అలియన్స్ ప్రతినిధి రోజా చంద్ మండలంలోని ఆరు పంచాయతీల పరిధిలోని 27 గ్రామాలలో 563 మంది మా తోట రైతులు యొక్క 500 ఎకరాలు మామిడి మరియు 2000 ఎకరాల జీడి 50 ఎకరాల పసుపు అల్లం పంటలకు ఆర్. ఏ.సర్టిఫికేషన్ చేయడానికి జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ పారినాయుడు గారి అధ్యక్షతనతో మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ పారి నాయుడు మాట్లాడుతూ గతంలో నాబార్డు సహకారంతో మా తోట కార్యక్రమాన్ని రైతుల సహకారంతో నిర్వహించుకోవడం జరిగినదని. అదే విధంగా వారు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి పంటలు ధ్రువీకరణ చేసుకోవలసిన అవసరం ఉందని, ఈవిధానంలో పండించే పంటలు ఇతర రాష్ట్రాలు ఇతర దేశాల్లో విక్రయించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని దళారులు బెడద లేకుండా ఉండడం వలన రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని కావున ఈ విధానాన్ని ఉపయోగించుకోవాలని. ఆయన అన్నారు. అందుకు 11 మంది అంతర్గత తనిఖీ దారులను ఎంపిక చేయడం జరిగినదని. వారికి ఒక్కొక్కరికి 50 మంది రైతులు చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. వారి యొక్క మొత్తం సమాచారం సేకరణ చేయడం క్షేత్రాలను పరిశీలించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మన గిరిజన ప్రాంతాల్లోని రైతులకు ఉపయోగా కరంగా ఉంటుందని. కావున చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. మరియు

రోజా చందు మాట్లాడుతూ. రైతులు పండించే పంటలు తక్కువగా అమ్ముడుపోవడ. పెట్టుబడులు పెరగడం మొదలగు పరిస్థితులు బట్టి రైతులు నష్టపోతున్నారు. కావున సర్టిఫికేషన్ చేయడం వలన వారికి నచ్చిన ప్రాంతంలో నచ్చిన వ్యక్తులతో వ్యాపార కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చునని.అందుకు రైతులు ఏ విధమైన రసాయన ఎరువులు పురుగు మందులు వాడకుండా ఉండవలసిన ఆవశ్యకత ఉండదని ఆయన కొనియాడారు. అలాగే మన రాష్ట్రంలోని మన జిల్లాలో గుమ్మలక్ష్మి పురం మండలంలోని ఆది తల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం పరిధిలోని రైతులని ఎంపిక చేయడం జట్టు సంస్థ పర్యవేక్షణ చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమం రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో గల రైతులు యొక్క క్షేత్రాలకు మాత్రమే సర్టిఫికేషన్ చేయడం జరుగుతుందని ఇది ఒక మోడల్ గా చేయడం జరుగుతుందని ప్రతి కార్యకర్త ప్రతి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఒక సైనికులు వలే పనిచేయవలసిన అవసరం ఉందని. ఆయన అన్నారు. అంతేకాకుండా. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధకులు.

పి. షణ్ముఖ రాజు మాట్లాడుతూ.రైన్ ఫారెస్ట్ అలయన్స్ దృవీకరణకు ప్రపంచ వ్యాప్త ఖ్యాతి ఉంది ప్రకృతి వ్యవసాయ. అని అన్నారు.

మాతోట రైతుల జీడి, మామిడి, పసుపు మరియు అల్లం పంటలకు ఆర్. ఏ. దృవీకరణ పొందటం వలన రైతులకు, పంట క్షేత్రాలకు , ఆవరణ వ్యవస్థకు, నీటి వనరులకు, అడవులకు, జంతుజాలానికి మేలు జరిగే అవకాశం ఉందని, వీరి యొక్క సుస్థిర వ్యవసాయ నాణ్యతా ప్రమాణాలు ఆచరించడం వలన సాగు ఖర్చులు తగ్గి నికరలాభం పెరుగుతుందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా. బాతుగొడబ గ్రామం దురజమ్ము గ్రామాలలో మా తోట రైతులు మరియు కార్యకర్తలతో అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. అలాగే

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిలబస్ డెవలప్మెంట్ కన్సల్టెంట్. టి శివాజీ. రాష్ట్రపతి అవార్డు గ్రహీత టీ శివకేశవరావు. మాస్టారు జట్టు సిబ్బంది.మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జీవ సిబ్బంది. మరియు తదితరులు పాల్గొన్నారు.

## రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం







**జిఓ నెంబర్ 3పై సమావేశంలో తీర్మానం.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 23**:మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. పలు సమస్యలపై అధికారులను ఎంపీటీసీలు సర్పంచులు నిలదీసి ప్రశ్నించారు. విద్య, వైద్య, రెవెన్యూ శాఖలపై సంబంధిత అధికారులను నిలదీయడంతో సమావేశం రసాభాసగా మారాయి. పాఠశాల అభివృద్ధిలో సర్పంచ్, ఎంపీటీసీలకు భాగస్వామ్యం చేయాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సిరిగం భాగ్యవతి మాట్లాడుతూ..ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ లో కొంతమంది సంబంధిత అధికారులు హౌసింగ్ లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, హౌసింగ్ బిల్లులు అందరికీ అందేలా చూడాలని అధికారులతో అన్నారు. దీంతో డబ్బులు వసూలు చేస్తున్న వారిని ఎంక్వయిరీ చేసి వారిపై చర్యలు తీసుకుంటామని, హౌసింగ్ లబ్ధిదారులందరికీ బిల్లులు పడేలా చేస్తామని హౌసింగ్ సంబంధిత అధికారి శ్రీనివాస నాయుడు సమాధానం ఇచ్చారు. లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ సమావేశంలో మాట్లాడుతూ.. జల జీవన మిషన్ నిధులతో గ్రామాలలో ప్రతి ఇంటింటికి కొళాయిలు పెట్టాలని ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, నాలుగు సంవత్సరాలుగా మంచినీటి సదుపాయాలు అందించలేదని సంబంధిత అధికారులను నిలదీశారు. దీనిపై స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ శాఖ తక్కువ నిధులు కావడంతోనే పనులు మధ్యలో ఆగిపోయిందని సమాధానం ఇచ్చారు. రెవెన్యూ శాఖలో కుల దృవీకరణ పత్రలు జారీ చేయుటలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సక్రమంగా పనిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు పాఠశాల తనిఖీల్లో, విద్యాభివృద్ధిలో ప్రజా ప్రతినిధులకు కలుపుకుని వెళ్ళాలని వైస్ ఎంపీపీ సత్యనారాయణ తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి పంచాయతీలో రైతులకు పవర్ వీడర్, టిల్లర్, టర్మెరిక్ డ్రంమింగ్ వంటి వ్యవసాయ పరికరాలు రైతులకు అందించాలని వ్యవసాయ అధికారి శ్రీనివాస బాబుకి వైస్ ఎంపీపీ సూచించారు. రహదారుల్లో జంగిల్ కటింగ్ నిర్వహించాలని, గ్రామాలలో రైతులందరికీ పశువుల శాలలు మంజూరు చేయాలని సమావేశంలో అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువచ్చారు. గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో ప్రజా ప్రతినిధులకు ముందస్తు సమాచారం అందించాలని రెవెన్యూ శాఖ అధికారులను ప్రజా ప్రతినిధులు కోరారు. వైద్య శాఖలో నిర్లక్ష్యపు ధోరణి వీడాలని, సమయపాలన పాటించాలని వైద్యాధికారులను సూచించారు. జిఓ నెంబర్ 3 కొరకు సమావేశంలో తీర్మానం చేశారు. దీనిపై స్పందించిన మండల అభివృద్ధి అధికారి ఈ తీర్మానాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని సమావేశంలో తెలిపారు. సమావేశంలో హాజరుకాని అధికారులపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదేమైనా మండలంలో జరిగిన సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది.

## పహల్గామ్ ఉగ్రదాడి ఖండిస్తూ వైసీపీ శాంతి ర్యాలీ...




**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ -23.**

జమ్మూకాశ్మీర్ పహల్గామ్ లో పర్యాటకులు పై ఉగ్రవాదులు జరిపిన దాడులు ను ఖండిస్తూ మరణించిన వారి ఆత్మ లకు శాంతి చేకూరాలని కురుపాం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కొవ్వొత్తులు తో శాంతి ర్యాలీ బుధవారం సాయంత్రం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మృత్యువాత పడిన వారి కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలవాలని కోరారు.ఉగ్రవాదులు దాడులకు పాల్పడిన ఘటన అత్యంత హేయమైన దని అన్నారు

ఎంపీపీ శెట్టి పద్మావతి ,జడ్పీటీసీ సుజాత ,జడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ నిషార్ , ఉపసర్పంచి షేక్ ఆదిల్ ,మండల కోఆప్షన్ మెంబర్ జీలానీ ,ఎంపీటీసీలు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజలను నమ్మించి ఒమ్ము చేయడమేచంద్రబాబునాయుడు పేటెంట్ హక్కు

**జీవోనెంబర్3పైఇచ్చినహామీని విస్మరించిన ముఖ్యమంత్రి**

**ప్రత్యామ్నాయ జీవో లేకుండా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల గిరిజన యువతకుఅన్యాయం.**

**పాడేరు మాజీ శాసనసభ్యురాలు, వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి**

**చింతపల్లిపెన్ పవర్ ఏప్రిల్ 23:** ఎన్నికల్లోమొట్ట మొదటి హామీని విస్మరించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట తప్పారని పాడేరు మాజీ శాసన సభ్యురాలు, వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం చింతపల్లి వచ్చిన ఆమె స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి తో కలిసి మాట్లాడుతూ నాడు ప్రతిపక్ష నాయకునిగా అధికార వైకాపా పై అసత్య ఆరోపణలు చేసిన చంద్రబాబు నాయుడు అమలు సాధ్యం కాని హామీలు గుప్పించి గిరిజన ఉద్యోగులను, యువతను నిలువునామోసగించారన్నారు. జీ వో నెంబర్ 3 అనేది గిరిజనులకు జీవనాడి అన్నారు. అటువంటి జీ వో నెంబర్ 3 విషయంలో నాటి తెదేపా ప్రభుత్వంఉదాసీనంగా వ్యవహరించడం వలననే సుప్రీం కోర్టు ఆ జీ వో ను రద్దు చేసిందన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన తమపై( వైకాపా), జీ వో నెంబర్ 3 రద్దు వైకాపా ప్రభుత్వ తప్పిదంగా తెదేపా దుష్ప్రచారం చేసిందన్నారు. తప్పు తెదేపా ప్రభుత్వంలో జరిగినప్పటికీ, నాడు అధికారంలోకి వచ్చిన వైకాపా బాధ్యతాయుతంగా వ్యవహరించి గిరిజనులకు అన్యాయం జరగకూడదనే ఆలోచనతో ప్రభుత్వం తరపున రిట్ పిటీషన్ వేయడం జరిగిందన్నారు. అదే క్రమంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఆలోచించే వారైతే ప్రతిపక్ష తెదేపా రిట్ పిటీషన్ ఎందుకు వేయలేదని ఆమె ప్రశ్నించారు. నాడు అరకు వేదికగా తాము అధికారంలోకి వస్తే జీ వో నెంబర్నుపునరుద్ధరించేందుకు కృషి చేస్తామని, లేని పక్షంలో ప్రత్యామ్నాయజీవోతీసుకువచ్చి గిరిజన ఉద్యోగులకు, యువతకు న్యాయంచేస్తామని హామీలిచ్చిన చంద్రబాబు నాయుడు, నాడు వైకాపా ప్రభుత్వం ఇచ్చిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ను దగా డీఎస్సీ నోటిఫికేషన్ గా అభివర్ణించి అమాయక గిరిజనులను మభ్య పెట్టిన తెదేపా పాలకులు,నాయకులు జీవో నెంబర్ త్రీ ని పునరుద్ధరించకపోగా ప్రత్యామ్నాయ జీవోను కూడా తీసుకురాకుండా నేడు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. జీవో నెంబర్ 3 వలన గిరిజనులకు శత శాతం ఉద్యోగఅవకాశాలు దక్కాల్సి ఉండగా , నేడు కూటమి ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ లో గిరిజనులకు ఆరు శాతం, గిరిజనేతరులకు 94% ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడం గిరిజన ఉద్యోగులను, యువతను దగా చేయడం కాదా అని ఆమె ప్రశ్నించారు. అదే క్రమంలో వైకాపాప్రభుత్వంప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని, వేతనం కూడా 10 వేల ఇస్తామని నమ్మ బలికిన నారా చంద్రబాబు నాయుడు, వైకాపా ప్రభుత్వంలో సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా ఐదు వేల రూపాయల వేతనం చేసుకున్న వాలంటీర్ వ్యవస్థను ఎందుకు కొనసాగించడం లేదని ఆమె ప్రశ్నించారు. ఇదేవిధంగా 2002 లో తెదేపా ప్రభుత్వంలో నోటిఫికేషన్ ఇచ్చి అర్హత ప్రకారం ఆరోగ్య సహాయకులు గా ఉద్యోగ అవకాశాలు కల్పించిన తెదేపా ప్రభుత్వం, 23 ఏళ్ల పాటు పనిచేసిన వారిని ఇదే తెదేపా ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా తొలగించి ఆ కుటుంబాలను రోడ్డున పడవేయడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. ఇటువంటి అనేక మోసపూరిత హామీలతో ప్రజలను మోసగించడంలో తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరితేరారని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# 'మిస్సింగు మొబైల్ ట్రాకింగ్ సిస్టం'





**264 మొబైల్స్ ను ట్రేస్ చేసి, బాధితులకు అందజేత**

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 23** :జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్స్ ను సైబరు సెల్ పోలీసులు గత కొద్ది రోజుల్లో ట్రేస్చేసిన సుమారు రూ.42.85 లక్షల విలువైన 264 మొబైల్స్ ను తిరిగి బాధితులకు ఏప్రిల్ 23న అందజేసామని జిల్లా పోలీసు
కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమా వేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - వివిధ ప్రాంతాల్లో మొబైల్స్ ను పోగొట్టుకున్నబాధితులు ఇకపై విజయనగరం పట్టణంలోని సైబరు సెల్ కార్యాలయంకు రావాల్సిన అవసరం లేదని, తమకు దగ్గరలోని పోలీసు స్టేషన్ను సంప్రదించి, మొబైల్ పోయినట్లు లేదా మిస్ అయినట్లుగా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోనులను ట్రాక్ చేసేందుకు ప్రత్యేకంగా 'మిస్సింగు మొబైల్ ట్రాకింగ్ సిస్టం' ను ఏర్పాటు చేసామన్నారు. ఈ విధానంతో మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు విజయనగరం పట్టణంలోని సైబరు సెల్ కార్యా లయంకు రావాల్సిన అవసరం లేదన్నారు. మొ బైల్ పోగొట్టుకున్న వ్యక్తులు తమకు దగ్గరలోని పోలీసు స్టేషను సంప్రదించి, పోగొట్టుకున్న మొబైల్స్ వివరాలను అందించినట్లయితే, వారు సదరు ఫిర్యాదును 'మిస్సింగు మొబైల్ ట్రాకింగ్ సిస్టం' ద్వారా పోయిన మొబైల్ను ట్రాక్ చేసేం దుకు చర్యలు చేపడతామన్నారు.జిల్లా ప్రజల కు పోలీసు సేవలను మరింత సులభతరం చేసేందుకు 8977945606 మొబైల్ నంబరును
కూడా ఏర్పాటు చేసామని, ఆ మొబైల్ నంబ రుకు 'హాయ్' అన్న సందేశాన్ని పంపితే, వారు పంపిన మొబైల్కు ఒక గూగుల్ ఫారం వస్తుంద న్నారు. ఈ గూగుల్ ఫారంను పూర్తి చేసి, తిరిగి 8977945606 పంపినట్లయితే, ఫిర్యాదును
నమోదు చేసుకొని, పోయిన మొబైల్ ను ట్రేస్ చేసేందుకు చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు జిల్లాలో సుమారు రూ.6కోట్ల విలువైన 3,300 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, బాధితులకు
అందజేసామన్నారు. అదే విధంగా ప్రస్తుతం మరో 264 మొబైల్ ఫోనులను సైబరు సెల్ పోలీసులు, సిబ్బంది నిరంతరం శ్రమించి, ట్రాక్ చేయడం జరిగిందన్నారు. దొరికిన మొబైల్స్ ను లేదా రశీదులు లేకుండా గుర్తు తెలియని వ్యక్తు ల నుండి మొబైల్స్ ను కొనుగోలు చేయడం మం చిది కాదని, వాటి వలన చట్టపరమైన ఇబ్బందు లు ఏర్పడవచ్చున్నారు. కావున, ఎవరికైనా మొబైల్ దొరికితే వాటిని స్థానిక పోలీసు స్టేషను కు అప్పగించాల్సిందిగా ప్రజలను జిల్లా ఎస్పీ నకుల్ జిందల్ కోరారు.అనంతరం, ట్రేస్ చేసిన 264 మొబైల్స్ను బాధితులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అందజేసారు. బాధితులకుఅందజేసిన వాటిలో 20 సాంసన్ మొబైల్స్, 93 - వివో, 30 - ఒప్పో, 45 - రియల్ మీ, 29 - రెడ్ మీ,15 పోకో, 10 - వన్ ప్లస్, 10 - ఐక్యూ, 3 - మోటోరోలా, 4 - ఇనిఫినిక్స్, 2 - నథింగ్, 2 - టెక్నో స్పార్క్, 1 - లావా బ్లేజ్ మొబైల్ ఉందని,మొత్తం 264 మొ బైల్స్ విలువ రూ. 42.85 లక్షలు ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్స్ తక్కువ వ్యవధిలోనే తిరిగి తమకు అప్పగించిన సైబర్ సెల్ పోలీసులకు, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గార్కి బాధితులు కృతజ్ఞతలు తెలిపి, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌ మ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివా సరావు, సైబరు సెల్ సిఐ బి. శ్రీనివాసరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, సైబరు సెల్ ఎస్ఐ నజీమా బేగం, సైబర్ సెల్ సిబ్బంది శ్రీని వాసరావు, వాసుదేవ్, తిరుపతి నాయుడు, రాజేష్ మరియు ఇతర పోలీసు అధికారులు,
సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల ఆర్థిక అభ్యున్నతికి కృషి

- ఏపీ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సీఈవో నాగ సాయి
- గాజువాక ఆటోనగర్ లో 'శుచి' ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రారంభం..



**గాజువాక: పెన్ పవర్ ,ఏప్రిల్ 23** బ్రాహ్మణుల ఆర్థిక సామాజిక అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ కృషి చేస్తుందని ఆ సంస్థ సీఈవో నాగ సాయి అన్నారు. బుధవారం గాజువాక ఆటోనగర్ ఈ బ్లాక్ లో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శుచి ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంస్థ లక్ష్యాలను ఆయన వివరించారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీడ్ క్యాపిటల్ నిమిత్తం 20 కోట్ల రూపాయలను 15 ఏళ్లలో చెల్లించే విధంగా రుణం మంజూరు చేసిందని అన్నారు. ఇందులో ఐదు కోట్ల రూపాయలు గ్రాంట్ ఇచ్చినట్లు తెలిపారు. బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తుందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ తమ సంస్థ సభ్యత్వలను స్వీకరిస్తోందన్నారు. ప్రస్తుతం 17 జిల్లాల్లో 17 శాఖలతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిత్యం విశాఖ నగర ప్రజలకు అవసరమయ్యే ఆహార పదార్థాలను స్వచ్ఛంగా అందించడమే ఈ సంస్థ లక్ష్యమని ఆయన వివరించారు. ఇడ్లీ, దోశ రుబ్బు, చపాతి తొలి దశలో తయారు చేస్తారు. బ్రాహ్మణ మహిళలకు ఉపాధి కల్పించడం జరుగుతుందని డివిజనల్ కోఆపరేటివ్ అధికారి పి దుర్గాప్రసాద్, ఐలా కమిషనర్ కిషోర్, ఐలా సభ్యులు మాట్లాడారు. విశాఖ ఆటోనగర్లో ఈ సంస్థ కార్యకలాపాలు ప్రారంభించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శుచికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా సంతోషమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ గొర్తి, బాల త్రిపుర, బ్రాంచ్ మేనేజర్ తాత శ్రీనివాస్, స్థానిక బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాలికను రక్షించిన కానిస్టేబులుకు ప్రశంసా పత్రం ప్రదానం

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 23** :విజయనగరం పట్టణం వైఎస్ఆర్ నగర్ ప్రాంతం లోని ఒక అపార్టుమెంటులో ఒకమ్మాయి ఆత్మ హత్యకు ప్రయత్నిస్తున్నట్లుగా డయల్ 112కు వచ్చిన ఫిర్యాదుపై, విజయనగరం 2వ పట్టణ కానిస్టేబులు సకాలంలో స్పందించి, 17సం.ల బాలికను రక్షించిన కానిస్టేబులు ఆర్.జగదీష్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 23న జిల్లా పోలీసుకార్యాలయంలో అభినందించి, ప్రశంసా పత్రం అందజేసారు.వివరాల్లోకి వెళ్ళితే. విజ యనగరం పట్టణం వైఎస్ఆర్ నగర్లో నివాసం ఉంటున్న 17సం.ల ఒకమ్మాయి ఇంటిలో తలుపులు వేసుకొని, ఆత్మహత్యాయత్నంకు పాల్పడుతున్నట్లుగా డయల్ 112కు ఫిర్యాదు రాగా, సదరు విషయాన్ని కంట్రోల్ రూం పోలీసు లుకు సమాచారం అందించగా, విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనులోకానిస్టేబులుగా పని చేస్తున్న ఆర్.జగదీష్ ను సంబంధిత అధి కారులు పంపారన్నారు. కానిస్టేబులు ఆర్.జగదీ ష్ సకాలంలో స్పందించి, సంఘటనా స్థలంకు చేరుకోగా, అప్పటికే సదరు అమ్మాయి ఒక గది లోకి వెళ్లి, తలుపు వేసుకొని, ఆత్మహత్యా యత్నంకు పాల్పడుతున్నట్లుగా గుర్తించారన్నా రు. కానిస్టేబులు ఆర్.జగదీష్ సమయస్ఫూర్తితో వ్యవహరించి, గది తలుపులు పగులుగొట్టి, లోపలకు ప్రవేశించి, ఉరి వేసుకోవడానికి ప్రయ త్నిస్తున్న అమ్మాయిని, స్థానికుల సహకారంతో ఆమెను క్రిందకు దించారన్నారు. విచారణలో అమ్మాయి చదవును నిర్లక్ష్యం చేయడం, స్నేహి తులతో తరుచూ ఎక్కువ సమయం గడుపు తున్నందున తల్లిదండ్రులు మందలించడంతో ఆత్మహత్యకు యత్నించినట్లుగా గుర్తించి, సదరు అమ్మాయికి 2వ పట్టణ పోలీసులు కౌన్సిలింగు నిర్వహించారన్నారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.సకాలంలో స్పందించి, ఆత్మహత్యయత్నం నుండి బాలికను రక్షించిన కానిస్టేబులు ఆర్.జగదీష్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేకం గా అభినందించి, సంఘటన జరిగిన తీరును, ఆమెను రక్షించేందుకు తీసుకున్న చర్యలను
కానిస్టేబులు జగదీష్ ను అడిగి తెలుసుకొని, ప్రశంసా పత్రం ప్రదానం చేసారు.
ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎం. శ్రీనివాసరావు, విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు ని కలిసిన మండల నాయకులు



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 23** :అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు గా నియమితులు అయినా మాజీ మంత్రి చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ గుడివాడ. అమర్ నాథ్ ను పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏడువక సత్యారావు అద్వర్యం లో డీసి ఎం ఎస్ చైర్మన్ పల్లా నర్సింగ రావు, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి.వెంకటరావు,వైస్ ఎంపీపీ బైనా ఈశ్వర్ రావు,బొడ్డు. శ్రీరామ్ మూర్తి, మొల్లి స్వామినాయుడు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పదో తరగతి ఫలితాలో మండల టాపర్ గా కిముడు తనుశ్రీ

- మండలంలో పదో తరగతి ఉత్తర్ణత 31.25 శాతం.
- ఏ టి డబ్ల్యూ ఓ స్వర్ణలత.
- విద్యాశాఖ అధికారులు కోడా కృష్ణమూర్తి, రత్నా కుమార్.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 23.**పదో తరగతి పరీక్ష ఫలితాలలో ముంచంగిపుట్టు మండల టాపర్ గా 480 మార్కులతో కిముడు తనుశ్రీ టాపర్ గా నిలిచారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో 31.25 శాతం ఉత్తీర్ణత సాధించారని ఏ టిడబ్ల్యూ ఓ స్వర్ణలత, మండల విద్యాశాఖ అధికారులు కృష్ణమూర్తి, రత్న కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. 2024-25 విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో మండల వ్యాప్తంగా 31.25 శాతం విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని వారు తెలిపారు. ఈ ఫలితాలలో బంగారుమెట్ట జిటిడబ్ల్యూ ఏ గర్ల్స్ పాఠశాల విద్యార్థిని కిముడు తనుశ్రీ 480 మార్కులతో మండల టాపర్ గా నిలిచిందని అన్నారు. మండల టాపర్ గా నిలిచిన తనుశ్రీ నీ అభినందిస్తున్నమన్నారు. మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలలో 448 మంది విద్యార్థులు హాజరుకాగా, 140 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 308 మంది ఫెయిల్ కావడం జరిగిందని వారు తెలిపారు. మండలంలో విద్యావ్యవస్థ బలోపేతానికి తమ వంతు సహాయశక్తుల కృషి చేస్తున్నామని, విద్యార్థులకు బేస్ లైన్, మిడ్లైన్, ఎండ్ లైన్ టెస్టులను నిర్వహించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని అన్నారు. మండల వ్యాప్తంగా పాఠశాల భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న 43 పాఠశాలలకు గాను, మొదటి విడతగా 16 పాఠశాలలకు నూతన భవనాలు మంజూరు కావడం జరిగిందని, ఒక్కొక్క పాఠశాలకు 13 లక్షల మంజూరు కాగా ప్రధానోపాధ్యాయుల ఖాతాలో మొదటి విడతగా ఐదు లక్షలు జమ చేయడం జరిగిందని అన్నారు. మిగిలిన పాఠశాలలకు కూడా రెండో విడత త్వరలో మంజూరు అవుతుందని వారు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో కూడా విద్యావ్యవస్థ బలోపేతానికి, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

## ఎస్ ఎస్ సి 2025 ఫలితాల్లో జయభేరి మోగించిన :: ర్యాలి రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు







**రావి మౌనిక 581/600**

**పెండెం లలిత నాగేశ్వరి 577/600**




**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 23:**ఎస్.ఎస్.సి. మార్చి 2025 ఆత్రేయపురం మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు బాలురు 264, బాలికలు 301 మొత్తం 565 మంది విద్యార్థులు హాజరుకాగా, 224 బాలురు, 279 బాలికలు కలిపి 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 89% సాధించారని బుధవారం మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాద్, పాచ్చ సాహెబ్ పత్రికా సమావేశంలో తెలిపారు.వీరిలో మండల ప్రధమ స్థానం 581/600 మార్కులతో రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ర్యాలి విద్యార్థిని మొదటి స్థానం 'రావి మౌనిక' (తండ్రి వర ప్రసాద్) , ,పెండెం లలిత నాగేశ్వరీ (తండ్రి శ్రీ సూర్య చంద్ర సత్యనారాయణ) 577 మార్కులతో ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడపల్లికి చెందిన సోమి జ్ఞాన సత్య శ్రీ (తండ్రి శ్రీనివాస్)575 మార్కులతో మండల త్రుతీయ స్థానం సాధించారని, అన్నారు .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంకంపాలెం ఇద్దరు విద్యార్థినులు గుబ్బల కావ్య సాయి జానకి( తండ్రి శ్యామలారావు),%ఽ% సింగడాల రామ సంజన (తండ్రి ఏడుకొండలు) 573 మార్కులతో మండలంలో తదుపరి స్థానాల్లో నిలిచారని మండల విద్యాధికారులు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో 600 మార్కులకు 550 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 11 మంది విద్యార్థులు ఉన్నారు. మండలంలో ఎస్.ఎస్.సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులను, మండల పరిషత్ అధ్యక్షురాలు కుండా అన్నపూర్ణ, జెడ్.పి.టి.సి సభ్యులు బోనం సాయిబాబా, మండల అబివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్.వి.రామన్, మండల తహసిల్దార్ టి. రాజేశ్వర రావు, మండల నాయకులు, సర్పంచులు విద్యార్థులను అభినందించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, వారి ఉత్తీర్ణతకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు.

## పది ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన యట్టం వెంకటరమ్య

**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 23 :** బుధవారం విడుదలైన పదవతరగతి పరీక్షా ఫలితాల్లో కామరాజుపేట హైస్కూలు విద్యార్థిని యట్టం వెంకటరమ్య 578 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.కాగా ఏపిఆర్ఎస్ భూపతిపాలెం పాఠశాల విద్యార్థి 573 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు.మండలంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 803 విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 681 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 691 మంది విద్యార్థులకుగాను 574 మంది ఉత్తీర్ణత సాధించగా ,112మంది ప్రయివేటు పాఠశాల విద్యార్థులకు గాను 107 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత 82 శాతంగా ఉంది.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓ1%ఽ%2, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# మంత్రి నిమ్మలకు సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు వినతిపత్రం

- సుబ్బారెడ్డి సాగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి పనులను పరిశీలించడానికి శంఖవరం మండలం అన్నవరం గ్రామం విచ్చేసిన రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, టిడిపి శ్రేణులు, ఆయకట్టు రైతులతో కలిసి సుబ్బారెడ్డి సాగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి నిమ్మలకి వివరిస్తూ ప్రత్తిపాడు మండలంలో గల సుబ్బారెడ్డి సాగర్ కాలువ గట్లు, ఎడమ మదుం గేటు, కుడి మదుం గేటు పనులకు మరమ్మత్తు పనులకు అవసరమయ్యే నిధులను విడుదల చేయవలసిందిగా కోరారు. త్వరగా మరమ్మత్తు పనులు ప్రారంభించకపోతే వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని అత్యవసర పనులను త్వరితగతిన ప్రారంభించవలసిందిగా కోరుతూ వినతిపత్రం అందించారు. మంత్రిని కలిసిన వారిలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ), ప్రత్తిపాడు, శంఖవరం మండల పార్టీ అధ్యక్షులు అమరాది వెంకటరావు, బద్ది రామారావు, పర్వత సురేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ తదితరులు ఉన్నారు.

## పది ఫలితాల్లో శ్రీ విజేత నూరు శాతం ఉత్తీర్ణత



**తాళ్లపూడి, పెన్ పవర్, ఏప్రిల్ 23:** ఎస్ ఎస్ సి 2025 ఫలితాల్లో తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ తెలిపారు. ఎ.అమూల్య 533, పి సురేంద్ర నాయుడు 529, సి ఎచ్ సంజయ్ కుమార్ 522, ఎం హేమంత్ వర్ధన్ 519, వి వినోద్ 361, టి గణపతి 271 సాధించగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# శ్రమే అన్నింటికి మూలం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 23:** శ్రమే అన్నిటికి మూలం అని నారాయణ విద్యార్థులు మరోసారి చాటి చెప్పారని ప్రిన్సిపాల్ అనఫీ తెలిపారు, మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తాడేపల్లిగూడెం రామారావు పేట నారాయణ స్కూల్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నారాయణ స్కూల్ విద్యార్థిని టి.షణ్ముఖ 595 మార్కులు సాధించి సత్తా చాటింది, మంచి మార్కులు సాధించిన షణ్ముఖను ఉపాధ్యాయులు అభినందించి, ఆమె తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. స్కూల్ ప్రాంగణంలో సక్సెస్ మీట్ ని ఘనంగా నిర్వహించారు, స్కూల్ ప్రిన్సిపాల్ అనఫీ మాట్లాడుతూ శ్రమయే అన్నిటికి మూలం అని శ్రమిస్తే ఎంత కఠినమైన పరీక్షలను ఎదుర్కోగలమని తెలిపారు, నారాయణ స్కూల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏజిఎం రామిరెడ్డి, ఆర్ఐ సురేష్, ప్రిన్సిపాల్ అనిఫీ, కోఆర్డినేటర్ కిరణ్, డీన్ సురేష్, టెన్త్ క్లాస్ ఇంచార్జ్ వెంకట్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## సురేంద్ర రెడ్డి పుట్టినరోజుకు మజ్జిగ వితరణ....



**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 23:** బీజేపీ జిల్లా నాయకులు మల్లిడి సురేంద్ర రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అనపర్తి మండలం రామవరం గ్రామంలో మజ్జిగ వితరణ కార్యక్రమం జరిగింది. ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ శివా రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు మజ్జిగ వితరణ జరిగింది.

కొండపల్లి సురేష్, మల్లిడి సురేంద్ర రెడ్డి మిత్ర బృందం సుమారు 20 మంది "డైరీ ఫ్రెండ్స్ సర్కిల్" పేరిట ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా గత 10 రోజులుగా నిరంతరంగా మజ్జిగ వితరణ జరుగుతోంది. బుధవారం (పుట్టినరోజు సందర్భంగా) ప్రత్యేకంగా 200 లీటర్ల మజ్జిగను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మిల్క్ డైరీ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు చురుకుగా పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మల్లిడి సురేంద్ర రెడ్డి కి పుట్టినరోజు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి లతోపాటు బిజెపి, తెలుగుదేశం, జనసేన నాయకులు, గ్రామస్థులు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థులు

- మండలం ప్రథమ,తృతీయ స్థానాలతో ప్రభంజనం
- అభినందించిన కరస్పాండెంట్ వీరబాబు



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** మండలంలోని ఒమ్మంగిలో గ్రామంలో ఉన్న శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కరస్పాండెంట్ సుంకర వీరబాబు తెలిపారు. ప్రత్తిపాడు మండలంలో ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలిచి విజయ కేతనం ఎగుర వేశామని పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల్ని, వారి తల్లి తల్లిదండ్రులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలని తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భారతి విద్యానికేతన్ నుండి 69 మంది పరీక్షలకి హాజరు కాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. పల్లాటి లాస్య మానస్విని 600 మార్కులు గాను 588 మార్కులు, గొర్ల దుర్గ వైష్ణవి 583 మార్కులు సాధించి మండలం ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలిచారని తెలియచేసారు. అలాగే 550 మార్కులు పైబడి 10 మంది, 500 మార్కులు పైబడి 35 మంది విద్యార్థులు సాధించినందుకు గర్వంగా ఉందన్నారు. విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు సాధారణ విద్యార్థుల నుండి అసాధారణ ఫలితాలు సాధించడానికి శ్రీ భారతి విద్యానికేతన్ కృషి చేస్తుందన్నారు. అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను శ్రీ భారతి విద్యానికేతన్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామిశెట్టి బుల్లిరామన్న, ఏవోలు సుంకర గంగబాబు, సూరిశెట్టి సత్యనారాయణ, చెవల రాము, రామకుర్తి నాగ చిన్నా, పెట్టుం మూర్తి, ఇందుకూరి అనురాధ, గాధం నీలవేణి, కంటా అనంత, వల్లు దుర్గాభవానీలతో పాటు పలువురు విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియచేశారు.

# మా అన్నవరం గ్రామాన్ని 41:15 కాంటూరులో చేర్చాలి.






- జిల్లా కలెక్టర్,కు సమస్యలపై వినతిపత్రం అందజేత

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.23 :** మండలంలోని అన్నవరం గ్రామస్తులు బుధవారం జిల్లా కలెక్టర్,ను చింతూరు ఐ.టి.డి.ఎ.ప్రాజెక్టు అధికారి,అపూర్వ భరత్,ను కలసి మా అన్నవరం గ్రామాన్ని మొదటి ప్రాధాన్యత కాంటూరు 41.15 పోలవరం జాబితాలో కలపాలని,గ్రామస్తులు కోరారు. 2009 లో అన్నవరం గ్రామంలో జరిగిన గ్రామ సభలో పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు లో మా భూములు మునిగిపోతాయని,మాకు తెలియ జేశారు. రి.ప నెం.ఎ/9/2009 లో భూములు మునిగిపోతాయని తెలియజేస్తూ మాకు నోటీసులు అందించారు. కొంతమంది భూములకు నష్టపరిహారం ఇచ్చారు. ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్,లో కేవలం వి.ఆర్.పురం,దర్మతాళ్లగూడెం, మొద్దులగూడెం,శ్రీరామగిరి 41.15 మీటర్ల కాంటూరు స్థాయి క్రింద మునిగిపోతాయని,పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం గోదావరి వరదల సమయంలో అన్నవరంలో మా భూములు,గృహాలు పైన 40 మీటర్ల నీటిమట్టం లో మునిగిపోయేవి. ప్రతీ సారి వరదల సమయం లో పడుతున్న కష్టాలను చూసిన మా గ్రామానికి ఆర్.అండ్. ఆర్.జాబితాలో చోటు దక్కలేదని,మా గ్రామాల కష్టాలను తొలగించడానికి భూమి రీ సర్వే చేయాలని,పోలవరం సర్వే 2004-05 సంవత్సరంలో జరిగింది. ఆ తర్వాత సర్వేలు చేయలేదు. జనాభా పెరుగుతూ గృహాలు కూడా పెరుగుతున్నాయి. గత 20 సంవత్సరాలుగా రికార్డుల్లో చేర్చలేదు. పోలవరం భాదిత ఆదివాసీ గిరిజనులకు వారసత్వముగా వచ్చిన భూములు,గృహాలు కోల్పోతున్నప్పటికీ రికార్డు లో వారి పేర్లు లేవు. రీ సర్వే చేసి బాదితులను చేర్చుకొని,భూమి లేదా బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని,ఆన్లైన్ లో లేని పట్టా భూములను ఆన్లైన్ లో నమోదు చేసి నష్టపరిహారం ఇవ్వాలని,20 సంవత్సరాల పై నుండి వ్యవసాయం సాగు చేస్తున్న రెవిన్యూ భూములకు సర్వే చేసే పట్టాలు ఇప్పించి పోలవరం నష్టపరిహారం ఇవ్వాలని,నిర్వాసితులకు పునరావాసం కల్పించి,ఇక్కడ నుండి తరలించిన,తర్వాత అక్కడ వివాహాలు అయిన వారికి కూడా గృహాలు కొరకు భూమి కేటాయించాలని,వారికి కూడా న్యాయం చేయాలని,సమస్య లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి బురక కన్నారావు,బురక మారయ్య,సోడి దినేషా,సోడి వెంకమ్మ, కొవ్వాసి వెంకమ్మ,ఉయిక నూతన,కొవ్వాసి పెదరాముడు, కుంజా చిన్న రాముడు,బురక దుర్గారావు,మడకం సుబ్బారావు, గ్రామస్తులు తదతరులు పాల్గొన్నారు.

## అనపర్తి మండల ఉత్తీర్ణత 94.06 శాతం...







**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 23:** అనపర్తి మండలంలోని 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మొత్తం 556 మంది విద్యార్థులకు గాను 523 మంది విద్యార్థులు 94.06శాతం ఉత్తీర్ణత సాదించారు అనపర్తి ఎంఈఓ నల్లమిల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల పై ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మూడు పాఠశాలలు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయని అన్నారు. ప్రైవేటు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 240 మందికి గాను 239 మంది విద్యార్థులు (99.58%) ఉత్తీర్ణత సాధించారని అనపర్తి మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల నుండి మండలంలో మొదటి మూడు స్థానాల్లో శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 592 మార్కులతో మొదటి స్థానం, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కుతుకులూరు విద్యార్థి 587 మార్కులతో రెండవ స్థానం, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల అనపర్తి విద్యార్థిని 584 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.

ప్రైవేట్ పాఠశాలల్లో మొదటి రెండు స్థానాల్లో జి.బి.ఆర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి 596 మార్కులతో మొదటి స్థానం, టి ఎ ఆర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి 592 మార్కులతో రెండవ స్థానం సాధించారని, ఆయన తెలిపారు.. మండలంలో విభిన్న ప్రతిభావంతులు అయిన 9 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలకు హాజరయ్యి 9 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు మూడు మరియు మిగిలిన పాఠశాలలు ఉత్తీర్ణత శాతం మండల విద్యాశాఖ అధికారులు 1%ఽ%2 అనపర్తి. 73 మందికి 73 మంది లక్ష్మీ నరసాపురం గురుకుల పాఠశాల విద్యార్థులు పాస్ అయ్యారని అన్నారు.

# రక్తదానం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి -మంత్రి సుభాష్





**కాజులూరు, పెన్ పవర్,ఏప్రిల్ 23:** అన్ని దానాలకంటే రక్తదానం చాలా విలువైనదని,రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడదామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బుధవారం కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేసి ఇతరులకు మార్గదర్శకంగా నిలిచిన ఎంపీడీవో రాంబాబును,ఎంఈఓ దేవిడ్లను, వివిధ శాఖల అధికారులను, రక్త దాతలను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని,కేవలం దానం చేయడమొక్కటే మార్గమని మంత్రి అన్నారు. రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాన్ని పోగొట్టి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని పేర్కొన్నారు. తరచుగా రక్తం దానం చేయడం వల్ల క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే ముప్పుతప్పుతుందన్నారు. రక్తదానం చేయడం పట్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తదానంతో ఆరోగ్యం మెరుగు అవడంతో పాటు, మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు. మన వల్ల ఒక ప్రాణం నిలబడితే వచ్చే ఆనందం మాటల్లో వర్ణించలేమన్నారు. ముఖ్యంగా తల సేమియా వంటి వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అత్యవసరమని, వారికి తరచూ రక్తం మార్పిడి అవసరం అవుతుందని గుర్తు చేశారు. రక్త సేకరణ కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్న రెడ్ క్రాస్ సంస్థ నిర్వాహకులను ఈ సందర్భంగా మంత్రి సుభాష్ అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి జె.రాంబాబు,ఎంఈఓ డి.డేవిడ్ రాజు, పి.జాన్, వ్యవసాయ శాఖ అధికారి వి.అశోక్,ఏపీవో బి.వెంకటలక్ష్మి, మండల ఇంజనీరింగ్ అధికారి భవాని శంకర్,డాక్టర్ రామ్మోహన్ ప్రసాద్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రయ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు,యువకులు పాల్గొన్నారు.

# ఐదు బుధవారాల జగన్మోహిని కేశవ స్వామికి విరాళం

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 23:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ సన్నిధిలో బుధవారం వేకువ జామున స్వామివారికి మేలుకొలుపు సేవ విశిష్ట పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు ఘనంగా నిర్వహించారు. ఐదు బుధవారాల జగన్మోహిని కేశవ స్వామి ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పైడిపర్రు గ్రామానికి చెందిన మాచేపల్లి ఉత్తమ శేష వెంకటర ఆదిత్య వర్ధన్, రమ్య దంపతులు స్వామి వారి అన్నదాన పథకానికి 10, 116రూ విరాళంగా ,చింతపల్లి గ్రామం చెందిన వేముల మండల గిరి సన్యాసిరాజు స్వామి వారి కి 5000రూ, విరాళం . వేముల మందల లచ్చరాజు, వెంకాయమ్మ దంపతులు , వేములమంద జానకి రాముడు,5111 రూ విరాళం అందించారు వీరిని ఆలయ వేద పండితులు వెంకట అవధాని, వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారి దత్తు,స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.






# 585 మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల సుబ్బరాజు హై స్కూల్ విద్యార్థిని పూజిత

**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:23:**ఏలూరు జిల్లా చింతలపూడి
ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితలో పూజిత సాధించిన 585 మార్కులు అభినందనీయమని చింతలపూడి విద్యాశాఖ అధికారులు రామారావు, కిరణ్ తెలిపారు, చింతలపూడిలో సుబ్బరాజు ప్రభుత్వ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 585 మార్కులు సాధించిన పూజితని ఘనంగా సత్కరించారు,
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలపూడి మండలంలో ప్రభుత్వం పాఠశాలలో రికార్డు సాధించిందనీ తెలిపారు,
ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ బోధన వల్లన ఇది సాధ్యమైనట్లు తెలిపారు,
ఇదే పాఠశాలలో 8 మందికి ఐదు వందలు పైగా మార్కులు రావటం ఆనందగా ఉందని తెలిపారు,
చింతలపూడి ప్రభుత పాఠశాలలో గత సంవత్సరం 58శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ సంవత్సరం 70 ఉత్తీర్ణత



సాధించినట్లు తెలిపారు,
దీనికి సహకరించిన చింతలపూడి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను అభినందించారు,
అనంతరం సుబ్బరాజ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణని ఉపాధ్యాయులను అభినందించారు.

## నీటి ఎద్దడి నివారణకు అత్యవసర పనులు చేపట్టండి



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రియల్ 23:** వేసవిలో నీటి అద్దెడు తలెత్తకుండా నీటి సరఫరా కోసం తక్షణ అవసరాన్ని తీర్చే పనులను మంజూరు చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. బుధవారం ఎమ్మెల్యే పంచాయతీరాజ్ కమిషనర్ను కలిసి 416.9 8 కోట్ల రూపాయల అంచనాలతో 138 పనులు చేపట్టడానికి డిపిఆర్ ను అందజేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 413.74 కిలోమీటర్ల పైపులైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని 89 ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు, జిఎస్ఎల్ఆర్ లు, 84 బోర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రాధాన్యతలను బట్టి పనులు చేపట్టాలని కోరినట్లు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు.

## ఉగ్ర దాడులు అమానుషం.

- తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలి.
- జమ్ము కాశ్మీర్ ఘటన పై తోట ఖండన ..



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 23:**జమ్ము కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో తీవ్రవాదులు అమాయకులని పొట్టన పెట్టుకోవడం దారుణమని మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. ఈ దాడి ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 30 మంది పర్యాటకులు మృతి చెందర్నారు.20 మంది గాయపడ్డారన్నారని పేర్కొన్నారు. వీరిలో నేపాల్, యు ఏ ఈ కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నారన్నారు. లష్కరే తోయిబాతో సంబంధాలున్న రెసిస్టెన్స్ ఫ్రంట్ టి ఆర్ ఎఫ్ ఉగ్రవాదులు ఈ దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ముగ్గురు-నలుగురు ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం అమానుషం గా పేర్కొన్నారు. దాడిలో పాక్ ఆర్మీ రిటైర్డ్ జవాన్ ఆసిఫ్ ఫౌజీతో పాటు సులేమాన్ షా, అబు తల్హా గుర్తించబడ్డారని పేర్కొన్నారు. ఈ దాడి శాంతి భగ్నం చేసే కుట్రగా తోట అభివర్ణించారు. బాధితులకు తక్షణ న్యాయం చేయాలని కోరారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# పవర్ టిల్లర్స్ పంపిణీ.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 23 :**సబ్సిడీపై అందిస్తున్న పవర్ టిల్లర్స్, రోటావేటర్స్, ట్రాక్టర్ ఉపకరణాలు, స్ప్రేయర్స్ వంటి యంత్రాలను మండపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు బుధవారం రైతులకు పంపిణీ చేశారు. 25 పవర్ టిల్లర్ లు, 5 రోటావేటర్ లు, 10 ట్రాక్టర్ ఉపకరణాలు, 24 స్ప్రేయర్లు రైతులకు సబ్సిడీపై అందజేశారు. ఈ కార్యక్రమంలో మండపేట పుర పాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్ ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ, జిల్లా బిజెపి కార్యదర్శి గోదవర్తి రామచంద్రరావు, ఎంపిపి వుండమట్ల వాసు, నల్లమిల్లివీర్రెడ్డి, పిల్లా తాతీలు, టౌన్ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు,నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణవరంలో మహా అన్న సమారాధన.

- ఘనంగా లలితా సహస్రనామ పారాయణం.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్, 23:**మండలంలోని పాత కృష్ణవరం గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మంటలమ్మ అమ్మ వారి 45 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 3 వ రోజు అమ్మవారి ఆలయం వద్ద గ్రామ పెద్దలు, చిన్నలు సహకారంతో మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంటలమ్మ ఆలయం వద్ద జగ్గంపేట, ఏలేశ్వరం, లింగంపర్తి పోతులూరు గ్రామాలనుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి లలిత సహస్ర నామ పారాయణం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నసమారాధన కార్యక్రమానికి కృష్ణవరం గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడమే కాకుండా, తీర్థ ప్రసాదములతో పాటు అమ్మవారి అన్న ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జన సేన కన్నీటి నివాళి.




### వేగుళ్ళ లీలా కృష్ణ ఆధ్వర్యంలో.
### కొవ్వొతుల ర్యాలీ.
### పెహల్గాం మృతులకు నివాళి.
### దేశ ద్రోహులను ఏరివేత చేపట్టాలి.

**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 23:** జమ్ము కాశ్మీర్ లోని పర్యాటక ప్రాంతం
పెహల్గాం ఉగ్రవాద దాడిలో మృతులకి సంతాప సూచకంగా బుధవారం కొవ్వొతుల ర్యాలీ నిర్వహించారు . మండపేట కలువపువ్వు సెంటర్ వద్ద మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముంబైలో 2008లో జరిగిన మారణహోమం తరువాత పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద ఘటన భారతీను ఉలిక్కిపడేలా చేసిందన్నారు. అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కావడానికి కాస్త ముందుగా నలుగురు సాయుధ ముష్కరులు 26 మంది టూరిస్టులను పహల్గాంలో పొట్టనపెట్టుకోవడం అమానుషమని పేర్కొన్నారు. ఈ మారణహోమానికి కారకులైన ముష్కరులను మట్టుపెట్టేందుకు భద్రత బలగాలు పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయన్నారు. వేలాది మంది సాయుధ పోలీసులు, భద్రతా సిబ్బంది జమ్ముకశ్మీర్‌ను జల్లెడ పడుతున్నారనీ పేర్కొన్నారు. ఇది భయంకరమైన, విషాదకరమైన ఉగ్రవాద దాడి గా పేర్కొన్నారు. ఇది చాలా బాధాకరమైన, దిగ్భ్రాంతికరమైన ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. మతం పేరుతో అమాయక ప్రజలను చంపడం చాలా దుర్మార్గమైన, అమానుషమైన చర్య అన్నారు. వేగుళ్ళ లీలా కృష్ణ మాట్లాడుతూ దేశ ద్రోహులను ఏరివేత చేపట్టాలన్నారు.పౌర సమాజంలో ఉగ్రవాదానికి చోటు లేదని పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేయాలని పేర్కొన్నారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అమానవీయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతమాత్రం సహించరాదని అన్నారు.
జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘోర ఉగ్రవాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాప సూచకంగా జనసేన పార్టీ అధినేత, మూడు రోజుల పాటు సంతాప దినాలను జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారన్నారు. ఉగ్రవాద దుశ్చర్యలతో ప్రాణాలు కోల్పోయిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇరువురి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా నిలుస్తుందని చెప్పారు. భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నంచేయలేదని పేర్కొన్నారు. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రథం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.
ఈ కార్యక్రమం
లో జిల్లా గ్రంథాలయం మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు కొన సత్యనారాయణ, మండపేట నియోజక వర్గ బిజెపి కన్వీనర్ కోటిపల్లి సాయి రామ్, కో కన్వీనర్ కంకటాల మురళీ కృష్ణ, టౌన్ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మైనార్టీ నాయకులు ఎండి అతవుర రెహమాన్, ఎండి కరీం ఖాదారీ, కౌన్సిలర్
కాసిన కాశీ విశ్వనాథ్, జనసేనా టౌన్ అధ్యక్షులు నామాల చంద్రరావు, మండపేట మండల జన సేన అధ్యక్షులు కుంచె దుర్గా ప్రసాద్, రాయవరం జానసేనా అధ్యక్షులు వల్లూరి సత్య ప్రసాద్, జిల్లా జన సేన ప్రధాన కార్యదర్శి సారకుల అబ్బులు, జిల్లా జన సేన సంయుక్త కార్యదర్శి దాల పర్తి శ్రీనివాస్, చింతా శ్రీనివాస్, మామిడాల మనో కృష్ణ, గెడ్డపు కిరణ్, రామిసెట్టి రాజా , బొమ్మన సతీష్ కూటమి నాయకులు, బిజెపి, టిడిపి, జన సేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాలలో దాడులు నిర్వహించిన ఎక్సైజ్ పోలీసు వారు



**చింతలపూడి, పెన్ పవర్,ఏప్రిల్ 23:**ఏలూరు జిల్లా చింతలపూడి
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ %౦% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %౦% ఎక్సైజ్ ఆఫీసర్ (డీఓఈఓ) , ఏలూరు జిల్లా, వి .ఆవులయ్య గార్ ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ %౦% ఎక్సైజ్
స్టేషన్ పరిధి లో చింతలపూడి మండలం లోని నాగిరెడ్డిగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడుల లో భూక్యా వాలు అను వ్యక్తి కి సంబంధించిన (60) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి , అతనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడమైనది
అలాగే కామవరపుకోట మండలం లోని పాత నాటు సారాయి కేసులలో నిందితురాలు గా ఉన్న వాకా సావిత్రి ను కామవరపుకోట మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బి యన్ యస్ యస్ చట్టం ప్రకారం హాజరు పరచి,బైండ్ ఓవర్ నమోదు చేయడమైనది
స్టేషన్ పరిధి లో గల చింతలపూడి మండలం లోనీ తలార్లపల్లి గ్రామము నుండి చాట్రాయి మండలం మంకోలు గ్రామము నాకు పోవు దారిలో ఒక గుర్తు తెలియని వ్యక్తి తన %ఓూ ఞూ% మోపెడ్ %=వ్యఎ బీఓ. ~ఘా 20~ఞూ% 5905 గల బండి పై పది లీటర్ల నాటు సారాయి తో వదిలిపెట్టి పరార్ అయినాడు , అంతట సదరు వ్యక్తి గురించి ఎవరు అని దర్యాప్తు జరుగుచున్నది,
ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహ రావు, అబ్దుల్ ఖలీల్,మరియు సిబ్బంది పాల్గొన్నారు,
అలాగే ఈ రోజు ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు సి. ఐ.ఫణి కుమార్ గారు లింగపాలెం మండలం కె.గోకవరం గ్రామము లో సొంగ నగేష్ వద్ద నుండి నాలుగు లీటర్లు నాటు సారాయి మరియు సొంగ సుబ్బారావు వద్ద నుండి మూడు లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని వారిరువురు పై కేసు నమోదు చేయడమైనది.

## ప్రభుత్వ పాఠశాల జిల్లా టాపర్ గా కోదండరామ్ రెడ్డి...

- ఐఏఎస్ లక్ష్యంగా ముందుకెళతా...



**అనపర్తి పెన్ పవర్ ఏప్రిల్ 23:**ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ప్రజవ తరగతి పరీక్షా ఫలితాలలో అనపర్తి బాలుర ఉన్న పాఠశాల విద్యార్థి సత్తి కోదండ రామ్ రెడ్డి జిల్లా టాపర్ నిలిచారు. జిల్లా ఉన్నతాధికారులు ఇచ్చిన సమాచారం మేరకు అనపర్తి ఎమ్ఈఓ నల్లమిల్లి సత్తిరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.
తూర్పుగోదావరి జిల్లా ఫలితాల ప్రకారం కోందండరామ్ రెడ్డిని పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించినట్లుగా ప్రకటించారు. అనపర్తి గ్రామానికి చెందిన సత్తి హరిధనరెడ్డి, శ్రీవాణి దంపతుల కుమారుడైన కోదండరామ్ రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల బోధనా సహకారం వలనే ప్రభుత్వ పాఠశాలల విభాగంలో టాపర్ నిలవగలిగానన్నారు. తాను భవిష్యత్ లో సివిల్స్ లో ఐఏఎస్ సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానన్నారు. టాపర్ గా నిలిచిన కోదండరామ్ రెడ్డిని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## అంబులెన్స్ ను ప్రారంభించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**పోలవరం, పెన్ పవర్, ఏప్రిల్:23:**ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం
ఆదివాసీ ప్రాంతంలో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా కొత్త అంబులెన్స్ ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు
ఐ టీ డి ఏ - కె.ఆర్. పురం లో నేడు మంత్రి గారి పోలవరం నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఐటిడిఎ పో రాములు నాయక్ మరియు డి యమ్ హెచ్ ఓ సురేష్ ఆధ్వర్యంలో కొత్తగా ఆరోగ్య సేవల కోరకు కొనుగోలు చేసిన అంబులెన్స్ ను పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు,
ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు,జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొటికలపూడిగోవిందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,జిల్లా కార్యదర్శి గెడ్డమురు రవి కుమార్,గోపాలపురం జనసేన ఇంచార్జ్ సువర్ణ రాజు,చింతలపూడి జనసేన ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య, పోలవరం నియోజకవర్గం ఏడు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం, బీజేపీ మండల అధ్యక్షులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదిలో మండల టాపర్ కలపర్తి సాయి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఏప్రిల్ 23 :**పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్ గా జీలుగుమిల్లికి చెందిన కలపర్తి సాయి పవన్ కుమార్ 568 మార్కులు సాధించాడని ఎంఈఓ కే శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మండల వ్యాప్తంగా 354 మంది పరీక్షలకు హాజరు కాగా 192 మంది ఉత్తీర్ణులయ్యారని ఆయన తెలిపారు. ఈ పరీక్షలలో 54 శాతం మంది పాసయ్యారని తెలిపారు. కలపర్తి సాయి పవన్ కుమార్ రామన్నపాలెం గ్రామానికి చెందినవాడు. జీలుగుమిల్లి జెడ్పీ హైస్కూల్లో చదివేవాడు. మండల టాపర్ గా రావడంతో హై స్కూల్ హెచ్ఎం చంద్రావతి, గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు, అంబేద్కర్ యూత్ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# జోరుగా బెట్టింగ్...

**విజయవాడ, ఏప్రిల్ 23, పెన్ పవర్:** తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ భూతం ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసింది. ఎంతోమంది యువత ఆయుష్షును అర్ధాంతరంగా ముగిసేలా చేసింది. ఇక ఏపీలోని చాలా బార్‌లలో రోజూ బెట్టింగ్ నడుస్తుంది. ప్రతీదగ్గర స్క్రీన్‌లు వేసి బెట్టింగ్‌లు జోరుగా నడిపిస్తున్నారు. దీంట్లో ప్రజా ప్రతినిధులకు కూడా వాటాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే వాళ్లవే బార్లు, వాళ్లవే బెట్టింగులు అని తెలుస్తోంది. ఉదాహరణకు ఏలూరులో రైల్వే స్టేషన్ సమీపంలో ఓ బార్ ఉంది. ఓపెన్ ఎయిర్ స్క్రీన్ ఏర్పాటు చేసి.. జోరుగా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది.దీనిపై ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేసింది. ఫలితంగా ఆన్ లైన్ బెట్టింగ్ కాస్త తగ్గింది. కానీ.. ఇన్నాళ్లు బెట్టింగ్ దోపిడీకి పాల్పడ్డ ముఠాలు ఇప్పుడు కొత్త దారిని ఎంచుకున్నాయి.ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆన్ లైన్ బెట్టింగ్‌పై గట్టి నిఘా ఉంది. దీంతో బుకీలు రూచ్ మార్చి.. మళ్లీ పాత పద్ధతిని ఎంచుకున్నారు. ఆఫ్ లైన్ బెట్టింగ్ దందా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఏపీ–తెలంగాణ సరిహద్దు పట్టణాల్లో ఈ దందా జోరుగా సాగుతోంది. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, అశ్వరావుపేట, మధిర, కొత్తగూడెం, బూర్గంపాడు, భద్రాచలం, వైరా ప్రాంతాల్లో గుట్టుగా బుకీలు దందా సాగిస్తున్నారు.ఇటు నల్గొండ జిల్లాలోని హుజూర్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో ఆఫ్ లైన్ బెట్టింగ్ దందా జోరుగా సాగుతోందని తెలుస్తోంది. ఈ ప్రాంతాలకు అటు ఏపీ నుంచి ఇటు తెలంగాణ నుంచి బెట్టింగ్ రాయుళ్లు వస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా బార్లు, చాయ్ కేఫ్‌లు, రెస్టారెంట్లు,



లాడ్జీలు ఆఫ్ లైన్ బెట్టింగ్‌కు వేదికలయ్యాయి. చాలా రోజులుగా పోలీసులు ఈ ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పై ఫోకస్ పెట్టడం లేదు. దీంతో బుకీలు రెచ్చిపోతున్నారు.ఆఫ్ లైన్ బెట్టింగ్ స్పాట్‌కు తక్కువ మంది వెళ్తున్నారు. అక్కడ ఉన్న బుకీలు, బ్రోకర్లు అమాయకులకు ఫోన్లు చేసి బెట్టింగ్ పెట్టేలా ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఈ విష సంస్కృతి మారుమూల పల్లెలకూ పాకింది. నెలకు రూ.10 వేలు సంపాందించే వారు కూడా క్రికెట్ బెట్టింగ్‌కు బానిసలవుతున్నారు. బాల్ టు బాల్, ఓవర్ టు ఓవర్, వికెట్ టు వికెట్.. ఇలా రకరకాలుగా బెట్టింగ్ నడుస్తోంది. ఇప్పటికే ఎంతోమంది డబ్బులు పోగొట్టుకొని చెప్పలేని తిప్పలు పడుతున్నారు.ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లో మోసపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అనధికారిక వ్యక్తులు లేదా సంస్థలు బెట్టింగ్ నిర్వహిస్తే, మీ డబ్బును కోల్పోయే ప్రమాదం ఉంది. గెలిచినప్పటికీ, వారు చెల్లించకపోవచ్చు. ఆఫ్‌లైన్‌లో ఎంత మొత్తం బెట్ వేస్తున్నారో ట్రాక్ చేయడం కష్టం. ఇది ఎక్కువ నష్టపోయేలా చేస్తుంది. బెట్టింగ్ వ్యసనంగా మారితే.. అది వ్యక్తిగత, కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆఫ్‌లైన్‌లో ఈ వ్యసనం మరింత వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది.

# అనంత వైసీపీలో వర్గపోరు



**అనంతపురం, ఏప్రిల్ 23, పెన్ పవర్:** అనంతపురం ఉమ్మడి జిల్లాలో పెనుగొండ తెలుగుదేశం పార్టీకి అత్యంత పట్టున్న నియోజకవర్గం. అలాంటి చోట 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన సమయం లోనే పెనుకొండ లో కూడా మొట్టమొదటి సారి వైసిపి బోణీ కొట్టింది. దీంతో సరాసరి పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయనకీ సైతం జగన్ రెడ్డి మంత్రి పదవి కూడా కట్టబెట్టారు. ఇక్కడి వరకు అంతా సవ్యంగానే జరిగింది. తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలచిందన్న చందంగా జగన్ రెడ్డి చేసిన ప్రయోగం బెడిసికొట్టింది. అనంతరం 2024 ఎన్నికల్లో శంకర్ నారాయణ కాదని అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్‌నుకు చాన్స్ ఇచ్చారు. పెనుగొండ నియోజకవర్గం బీసీకి ( కురుబ ) కంచుకోట అలాంటి నియోజకవర్గంలో ఎప్పుడు తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తూ వచ్చింది. వైయస్ ఆర్ పార్టీ ఆవిర్భావం నుంచి కూడా జగన్మోహన్ రెడ్డికి వెన్నంటే ఉంటూ వస్తున్న కృప శంకర్ నారాయణ కు 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి జగన్ బరిలో నిలిపాడు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి కే పార్థసారధి పై శంకర్ నారాయణ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అనంతరం శంకర్ నారాయణ కు జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవిని కూడా కేటాయించారు. 2024 ఎన్నికల్లో శంకర్ నారాయణ ను అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా బరిలోకి దింపి అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ ను పెనుగొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. కానీ ఆమె పరాజయం పాలయ్యారు. 2024 ఎన్నికల ఓటమి అనంతరం వైయస్సార్సీపీలో వర్గ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. బలమైన అభ్యర్థి శంకర్ నారాయణ కాదని ఉషాశ్రీ చరణ్ కు టికెట్ కేటాయించినప్పటి నుంచి కూడా పెనుగొండ నియోజకవర్గం లో వర్గ విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. నియోజకవర్గ ఇన్చార్జిను మార్చాలన్న ప్రతిపాదన జగన్ వరకు వెళ్లినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఉషశ్రీ చరణ్ శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షురాలుగా కూడా కొనసాగుతున్నారు. పెనుగొండ నుంచి పరిటాల రవీంద్ర మూడు సార్లు వరుసగా విజయం సాధించారు. ఆయన హత్య తర్వాత రవి భార్య పరిటాల సునీత ఒక్కసారి పెనుగొండ నుంచి గెలుపొందారు. మొత్తంగా ఇప్పటివరకు 8 సార్లు పెనుగొండ నుంచి టీడిపి విజయం సాధించింది. ఉషాశ్రీచరణ్‌ను పెనుగొండకు మార్చిన జగన్ 2019 ఎన్నికల్లో మాజీ మంత్రి శంకర నారాయణ వైసీపీ నుంచి గెలుపొందారు. ఆ తర్వాత పరిణామాలు మారిపోయాయి. అనంతపురం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన శంకరనారాయణ.. తిరిగి పెనుకొండ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ పదవి ఆశిస్తూ పావులు కదుపుతున్నార%స్త్ర%. మండల స్థాయిలో తన వర్గీయులతో సమావేశాలు పెట్టి మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారంట. పార్టీ అధ్యక్షుడు జగన్, ఇతర పార్టీ పెద్దల వద్దకు వెళ్లి నియోకవర్గ ఇన్చార్జ్ పదవి శంకర్ నారాయణకే ఇవ్వాలని పెనుగొండ సెగ్మెంట్ పరిధిలోని మండలాల నేతలు వత్తిడి తెస్తున్నారు. ఉష శ్రీ చరణ్ హైకమాండ్ దగ్గర తన పలుకుబడిని ఉపయోగించి పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారంటూ శంకరనారాయణ వర్గీయుల్ని కొందర్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. దాంతో పెనుగొండలో వారద్దరి మధ్య పరిస్థితి ఉప్పునిప్పులా తయారైందంటున్నారు . ఎప్పుడో వచ్చే ఎన్నికల కోసం వారిద్దరు అలా కుస్తీ పడుతుంటే.. ఇటీవల వారిద్దరికి పోటీగా మూడో వ్యక్తి సీన్లోకి వచ్చి ఇన్చార్జ్ పదవి కోసం పోటీ పడుతున్నారంట. ఉషాశ్రీ, శంకరనారాయణలను పెనుగొండ వైసీపీలో సైడ్ చేయడానికి శిల్పా అనే కొత్త నాయకురాలు ప్రయత్నిస్తున్నారనీ టాక్ నడుస్తోంది. ఇప్పటికే పెనుగొండ లో ఇద్దరు మాజీ మంత్రులు శంకర్ నారాయణ , ఉష శ్రీ చరణ్ లు రెండు వర్గాలుగా వైసీపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే ఇన్చార్జ్‌గా ఉష శ్రీ చరణ్ ఏమాత్రం ప్రభావం చూపించలేకపోతున్నారని పార్టీ క్యాడర్ ఆరోపణలు గుప్పిస్తోంది.. ఈ క్రమంలో పెనుగొండ నియోజకవర్గం వైసీపీలో వర్గ విభేదాలను పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా పరిష్కారం చూపుతాడో వేచి చూడాల్సి ఉంది.

# తెరపైకి బల్లం సుధీర్ పేరు

**కడప, ఏప్రిల్ 23, పెన్ పవర్:** వైసీపీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై వ్యవహరించిన కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అలియాస్ రాజ్ కెసిరెడ్డి ఎట్టకేలకు అరెస్టయ్యారు.రాజ్ కెసిరెడ్డి రాజేష్‌రెడ్డి అనే మారు పేరు, నకిలీ గుర్తింపు పత్రాలతో గోవా నుంచి ఇండిగో విమానంలో హైదరాబాద్‌లో దిగారు. విమానాశ్రయంలో అప్పటికే మాటు వేసిన సిట్ అధికారులు పట్టుకున్నారు. అరెస్టు చేసినట్లు కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. శంషాబాద్ నుంచి రాత్రి 11.10 గంటలకు ఆయన్ను విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు కాగా రాజ్ కెసిరెడ్డి.సిట్ జారీ చేసిన నోటీసుల చట్టబద్ధతను సవాల్ చేస్తూ, ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టు, సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వాటి విచారణలన్నీ పెండింగ్‌లో ఉన్నాయి. మరోవైపు ఆయనపై లుకౌట్ సర్క్యులర్ జారీ అయింది. మరోవైపు రాజ్ కెసిరెడ్డి విచారణకు ఏ మాత్రం సహకరించకపోవటంతో.. ఆయన కుటుంబసభ్యులు, బంధువులు, బినామీలు, మద్యం కుంభకోణం సొత్తును పెట్టుబడులుగా పెట్టిన సంస్థలు, వాటి డైరెక్టర్ల నివాసాలు, కార్యాలయాల్లో సిట్ అధికారులు ఇటీవల వరుసగా
3 రోజులపాటు సోదాలు నిర్వహించారు. కీలక పత్రాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఆయన తండ్రి ఉపేంద్రరెడ్డికి నోటీసులిచ్చారు. ఇలా అన్ని వైపుల నుంచి అష్టదిగ్బంధం చేయడంతో తప్పించుకోవటం సాధ్యం కాదని గుర్తించిన రాజ్ కెసిరెడ్డి.. హైదరాబాద్ నుంచి చెన్నైకు చేరుకుని అక్కడి నుంచి విదేశాలకు వెళ్లిపోవాలని కుట్ర చేశారు. కానీ ఈ లోపు సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.కాగా కసిరెడ్డి విచారణ సందర్భంగా పలువురి పేర్లు బయటకు వచ్చినట్లు తెలుస్తుంది. నిన్న రాత్రి నుంచి కసిరెడ్డిని సిట్‌చీఫ్ రాజశేఖర్ బాబు విచారిస్తున్నారు. ఈవిచారణలో సిట్ చీఫ్‌తో పాటు ఏడుగురు అధికారుల బృందం ఉంది. అయితే వసూళ్ల నెట్‌వర్క్‌తో తనకు సంబంధం లేదని కసిరెడ్డి చెబుతున్నట్లు సమాచారం. గతంలో విజయసాయి, మిథున్ సిట్‌ఎదుట ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా విచారణ జరుగుతోంది. పలు ఆధారాలను చూపిస్తూ సిట్ బృందం ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో తెరపైకి బల్లం సుధీర్ అనే పేరు వచ్చింది. ఇతను కసిరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరుంది. లావాదేవీలన్నీ సుధీర్ ద్వారానే జరిపినట్టు తెలుస్తుంది. ఇంతకు సుధీర్ ఎవరు అనే కోణంలో అధికారులు కూపీ లాగే పనిలో ఉన్నారు. ఏపీ, తెలంగాణలో ఇసుక మాఫియాలోనూ ఇద్దరూ ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. కసిరెడ్డి, సుధీర్ కలిసి వందల కోట్ల రూపాయలు వెనుకేసుకొన్నట్లు సమాచారం. ఈ లిక్కర్ స్కాంలో కేసిరెడ్డి తర్వాత సుధీర్దే కీలకపాత్రఅని అంటున్నారు. సుధీర్ అరెస్ట్ అయితే మరిన్ని సంచలనలు బయటకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# కేశినేని బ్రదర్స్ మధ్య వార్



**విజయవాడ, ఏప్రిల్ 23, పెన్ పవర్:** బెజవాడ రాజకీయాలు మళ్లీ హీటెక్కాయి. కేశినేని నాని, కేశినేని చిన్నిల మధ్య మళ్లీ ట్వీట్ల యుద్ధం మొదలయింది. విశాఖపట్నంలో ఉర్సా క్లస్టర్ కంపెనీకి భూములను కేటాయించడంపై కేశినేని అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు నాయుడును ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. ఉర్సా క్లస్టర్ కంపెనీకి ఒక విశ్వసనీయత లేదని, 2025లో స్థాపించిన సంస్థ కావడంతో దానికి అతి తక్కువ ధరకు భూములను కేటాయించడంపై కేశినేని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని తెలిపారు. ఈ సంస్థకు ఇచ్చిన భూముల కేటాయింపులను రద్దు చేయాలని కూడా కేశినేని నాని కోరారు. దీనిపై అనేక విమర్శలు కూడా వెల్లువెత్తుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు... విశాఖపట్నంలో అతి తక్కువ ధరకు ఉర్సా క్లస్టర్ కంపెనీకి అరవై ఎకరాలు కేటాయించడం ఇప్పటికే విమర్శలకు తావిచ్చింది. ఊరూ పేరులేని సంస్థకు అంత విలువైన భూములను ఎలా అప్పగిస్తారని జాతీయ మీడియాలో సయితం కథనాలు ప్రసారమయ్యాయి. 2025లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత స్థాపించిన పరిశ్రమకు అంత పెద్ద సంఖ్యలో భూముల ఎలా కేటాయిస్తారన్న ప్రశ్నలు బాగా వినపడుతున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా కేశినేని నాని ఆయనకు బర్త్ డే విషెస్ చెప్పారు. 2024లో తనకు సీటు దక్కకపోవడంతో కేశినేని నాని టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీ నుంచి పోటీ చేసినా విజయవాడ పార్లమెంటు ప్రజలు మూడో సారి ఆదరించలేదు దీంతో మళ్లీ కేశినేని నాని చంద్రబాబుకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యలోనే ఆయన బర్త్ డే కి నిన్న ట్వీట్ చేసి నేడు మరో ట్వీట్ తో ఆయన సోదరుడు ప్రస్తుత ఎంపీ కేశినేని చిన్ని పితూరీలు చెప్పేందుకు సిద్ధమయ్యారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. కేశినేని నాని, కేశినేని చిన్నిలు అన్నదమ్ములయినప్పటికీ ఇద్దరి మధ్య ఆస్తుల వివాదాలతో పాటు రాజకీయ వైరుధ్యాలు ఉండటంతోనే ఈ ట్వీట్ వార్ స్టార్ట్ చేశారంటూ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ఆరోపించారు. ఉర్సా క్లస్టర్ సంస్థ కేశినేని చిన్నికి చెందిందని, దానికి అంత పెద్ద సంఖ్యలో భూములు కేటాయించడాన్ని కేశినాని నాని తప్పు పట్టడం ఇప్పుడు బెజవాడ పాలిటిక్స్ లో హీట్ ను రాజేసినట్లయింది. కేశినేని చిన్నికి సంబంధించిన సంస్థ కాబట్టే తక్కువ ధరకు అరవై ఎకరాల విలువైన భూములను కేటాయించారన్న అర్థం వచ్చే రీతిలో కేశినేని నాని ట్వీట్ చేయడం టీడీపీ నేతల ఆగ్రహానికి గురి చేసింది. అయితే దీనిపై బుద్ధా వెంకన్న మినహా ఎవరూ స్పందించకపోయినా కేశినేని నాని మరోసారి తన సోదరుడు చిన్నిని లక్ష్యంగా చేసుకుని ఈ ట్వీట్ చేశారంటూ పెద్దయెత్తున సోషల్ మీడియాలో టీడీపీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. నారా లోకేశ్ పేరును కూడా కేశినేని చిన్ని మద్యం, ఇసుక వంటి కేసుల్లో బయటకు తెస్తున్నారని కూడా కేశినేని నాని ట్వీట్ చేయడం ఇప్పుడు తెలుగుదేశం పార్టీలోనే కాదు.. కూటమి పార్టీల్లోనూ చర్చనీయాంశమైంది. మరోసారి బ్రదర్స్ మధ్య వార్ మళ్లీ మొదలయినట్లేనని విశ్లేషకులు చెబుతున్నారు

# తియ్యని పండ్ల వెనుక చేదు నిజాలు...

**విజయవాడ, ఏప్రిల్ 23, పెన్ పవర్:** నూజివీడు.. మామిడి పండ్లకు కేరాఫ్ అడ్రస్. నూజివీడు ప్రాంతంలో దాదాపు 40 వేల ఎకరాల్లో మామిడి పంటను సాగు చేస్తున్నారు. ఇక్కడ కాయలు కోయకముందే వ్యాపారులు రైతులతో ఒప్పందం చేసుకొని తోటలను కొనుగోలు చేస్తారు. ఆ పంట వరకు డబ్బులు చెల్లించి.. కోత మొదలు పెడతారు. దీంతో రైతులకు పండ్లతో సంబంధం ఉండదు. కేవలం పండించడమే వారి బాధ్యత.ఇదంతా ఎలా ఉన్నా.. అసలు సమస్య అక్కడే మొదలవుతోంది. వ్యాపారులకు విక్రయించని రైతులు.. పండ్ల పండాక కోసి.. మార్కెట్లకు తరలిస్తారు. కానీ.. వ్యాపారులు కొనుగోలు చేసిన తోటల్లో.. పండ్లు పూర్తిగా పండకముందే.. కోస్తున్నారు. వాటికి రసాయనాలు పూసి.. తొందరగా పక్వానికి వచ్చేలా చేస్తున్నారు. ఇలా చేయడంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. వాటిని ఇతర పట్టణాలు, నగరాలకు తరలించి విక్రయిస్తున్నారు.రసాయనాలతో పక్వానికి తెచ్చిన పండ్లను తింటే ఆరోగ్య సమస్యలు బారినపడే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పండ్లను తీసుకోవడం ద్వారా.. క్యాన్సర్, అల్సర్, లివర్, కిడ్నీ, జీర్ణ సంబంధిత వ్యాధులు, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, నరాల బలహీనతలకు గురయ్యే ప్రమాదం ఉంది. కాల్షియం కార్బైడ్ ద్వారా వెలువడే ఎసిటిలిన్ వాయువు.. నాడీ వ్యవస్థ మీద ప్రభావం చూపి తలనొప్పి, దీర్ఘకాలిక మత్తు, శక్తిని కోల్పోయే ప్రమాదముంది. చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తుతాయి.2011 ఆహార భద్రత, ప్రమాణాల నిబంధనలు ప్రకారం.. ప్రభుత్వం కార్బైడ్, ఎసిటిలిన్ రసాయనాలను నిషేధించింది. సహజంగా పండించే ఇథిలిన్‌ను మాత్రమే కొంత వరకు వినియోగించేందుకు అనుమతిచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. సుమారు 20 కిలోల పండ్లకు 5 గ్రాముల ఇథిలిన్‌ను వినియోగించాల్సి ఉంటుంది. మేలిమి పండులా కనిపించేందుకు వ్యాపారులు కార్బైడ్‌ను వినియోగిస్తున్నారు. ఆమోదించిన ఇథిలిన్‌తో పోలిస్తే కార్బైడ్, ఇతర రసాయనాలు మార్కెట్‌లో చౌకగా లభిస్తుండటంతో వీటిని వ్యాపారులు ఇష్టానుసారంగా వాడుతున్నారు.'కృత్రిమంగా పండించిన పండ్లను తిన్న వారికి వాంతులు, విరేచనాలు, దాహం ఎక్కువగా కావటం, కడుపులో తిప్పటం వంటి సమస్యలు వస్తాయి. మామిడి పండ్లను తినే ముందు ఉప్పు నీటిలో కడగాలి. కృత్రిమంగా పండించిన పండ్లను సాధ్యమైనంత వరకు తినకపోవడం మంచిది' అని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# జగన్ యూ.. టర్న్ తప్పదా...

**ఒంగోలు, ఏప్రిల్ 23, పెన్ పవర్:** మూడు రాజధానుల నుంచి మద్యం వరకు.. వలంటీర్ వ్యవస్థ నుంచి సచివాలయాల వరకు.. వైసీపీ అధినేత జగన్ చేసిన ప్రయోగాలు వికటించిన విషయం తెలిసిందే. ఇవే.. ఆయనను నిలువునా ముంచాయన్నది మేధావుల నుంచి విశ్లేషకుల వరకు చెబుతున్న మాట. తాను పట్టిన కుందేలుకు మూడు కాళ్లే అన్నట్టుగా ఆయన అప్పట్లో వ్యవహరించారన్న విమర్శలు తెలిసిందే. ఏరాష్ట్రంలోనూ లేని విధంగా మూడురాజధానులు తెచ్చారు. దీనిపైకేంద్రం కూడా విస్మయం వ్యక్తం చేసింది.ఇక, వలంటీర్ వ్యవస్థను తెచ్చామని చెప్పినా.. వారిని పొడిగించని ఫలితంగా ఇప్పుడు వారికి దిక్కు మొక్కు లేకుండా పోయింది. పైగా ఎన్నికల సమయంలో కీలక నాయకుల కంటే కూడా.. వారే ఎక్కువై పోయారన్నట్టుగా జగన్ వ్యవహరించారు. ఫలితంగా కార్యకర్తలు పోయి..వైసీపీని వలంటీర్లు నడిపించే పరిస్థితి వచ్చింది. ఇదో పెద్ద మైనస్‌గామారి.. ఎక్కడికక్కడ ఓటు బ్యాంకు చీలిపోయింది. ఫలితంగా వైసీపీ నాశనమైంది.ఇక, మరో రెండు కీలక విషయాలు.. మద్య నిషేధం.. చీప్ బ్రాండ్స్‌ను ఎక్కువ ధరలకు విక్రయించడం.. ఈ రెండు కూడా.. వికటించాయి. మద్యనిషేధం పేరుతో మంచి చేశామని జగన్ చెబుతున్నా.. ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. ఇక, సచివాలయాలను నిర్మించి.. మంచి చేసినా.. దానివల్ల కూడా ప్రయోజనం రాబట్టుకోలేక పోయారు. సొ.. మొత్తంగా జగన్ అనుసరించిన విధానాలు వివాదానికి దారితీశాయి. చివరకు ఆ పార్టీకి మైనస్ పై మైనస్ అయ్యాయి.ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల నాటికి.. జగన్ తన విధానాలను మార్చుకోక తప్పదన్న వాదన బలంగా వినిపిస్తోంది. "ఏం చేస్తారో.. ఏమో.. మా విధానాలు మారాల్సి ఉంది. ఏదీ ఒక్కటీ కూడా వర్కవుట్ కాలేదు. మా నాయకుడు ఆదిశగా అడుగులు వేస్తారని అనుకుంటున్నాం. ఇంకా మూడు రాజధానులని మేం ఎలా చెబుతాం" అని సీనియర్ నాయకుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వ్యాఖ్యలు పరిగణనలోకి తీసుకుంటే.. మార్పు తప్పదన్న సంకేతాలు వస్తున్నాయి. సో.. జగన్‌తన విధానాలను మార్చుకునే టైం త్వరలోనే ఉందని కూడా అంటున్నారు. మరి ఏంచేస్తారు..? కొత్త విధానాలు ఏంటి? అనేది వేచి చూడాలి.

## పాక్ పేసర్ అత్యుత్సాహం.. తలకేసి బాదడంతో ఉస్మాన్ ఖాన్‌కు తీవ్ర గాయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ క్రికెట్ లో ఎక్కడా జరగని ఊహించని సంఘటనలు పాక్ క్రికెట్ లో జరుగుతాయి. వీరు చేసే వింత పనులకి ఆశ్చర్యం కలగక మానదు. తాజాగా అలాంటి సంఘటన ఒకటి పాకిస్థాన్ సూపర్ లీగ్ లో చోటు చేసుకుంది. పీఎస్ఎల్ లో భాగంగా మంగళవారం(ఏప్రిల్ 22) ముల్తాన్ సుల్తాన్స్, లాహోర్ ఖలందర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో

జరిగిన వింత సంఘటన ఒకటి వైరల్ గా మారుతుంది. ఫాస్ట్ బౌలర్ ఉబైద్ షా అత్యుత్సాహం కారణంగా తమ జట్టు ఉస్మాన్ ఖాన్ గాయాలపాలయ్యాడు. 229 పరుగుల లక్ష్య ఛేదనలో లాహోర్ ఖలందర్స్ విజయం కోసం పోరాడుతోంది. ఇన్నింగ్స్ 15 ఓవర్ చివరి బంతికి ఉబైద్ షా ఒక స్లో బాల్ తో బిల్లింగ్స్ ను ఔట్ చేశాడు. మ్యాచ్ లో ఈ వికెట్ కీలకం కావడంతో ఉబైద్ షా ఆనందానికి అవధులు లేకుండా పోయింది. సంతోషంతో సెలెబ్రేషన్ ఓ రేంజ్ లో చేసుకున్నాడు. ఈ క్రమంలో నియంత్రణను కోల్పోయాడు. సహచర వికెట్ కీపర్ ఉస్మాన్ ఖాన్ కు హైఫై ఇచ్చే ప్రయత్నంలో అతని తలకేసి గట్టిగా బాదాడు. అత్యుత్సాహంలో ఉబైద్ షా తన అరా చేతితో ఉస్మాన్ తలను గట్టిగా కొట్టడంతో నొప్పితో అక్కడే పడిపోయాడు. హెల్మెట్ లేకుండా ఉండడంతో ఒక్కసారిగా ముల్తాన్ శిబిరంలో ఆందోళన కలిగింది. వెంటనే వైద్య శిబిరం వచ్చి అతనికి చికిత్స ఇవ్వడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ మ్యాచ్ లో ఉబైద్ షా 4 ఓవర్లలో 33 పరుగులు చేసి మ్యాచ్ ను మలుపు తిప్పాడు. మరోవైపు బిల్లింగ్స్ 23 బంతుల్లోనే 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 43 పరుగులు చేసి ముల్తాన్ ను వణికించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ముల్తాన్‌లో సుల్తాన్స్ 33 పరుగుల తేడాతో లాహోర్ ఖలందర్స్ పై ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ముల్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో లాహోర్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 195 పరుగులు మాత్రమే చేయగలిగింది.

## వార్నర్, గిల్ క్రిస్ట్ కాదు.. ఐపీఎల్ చరిత్రలో అతడే బెస్ట్ ఆస్ట్రేలియన్ ప్లేయర్: ఆరోన్ ఫించ్




ఐపీఎల్ చరిత్రలో ఆస్ట్రేలియా క్రికెటర్లు చూపిన ప్రభావం అంతా ఇంతా కాదు. 2008లో ప్రారంభమైన ఈ మెగా లీగ్ లో ఆసీస్ క్రికెటర్ల హవా ప్రతి సీజన్ లో నడుస్తూనే ఉంటుంది. మాథ్యూ హేడెన్, మైఖేల్ హస్సీ,ఆడమ్ గిల్ క్రిస్ట్, రికీ పాంటింగ్,షేన్ వాట్సన్, గ్లెన్ మెగ్రాత్ లాంటి దిగ్గజ క్రికెటర్లు తమ ప్రభావాన్ని చూపగా.. ఆ తర్వాత స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, డేవిడ్ వార్నర్ తమ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించారు. అంతర్జాతీ క్రికెట్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ ప్లేయర్ గా రికార్డ్ ఉన్న ఆరోన్ ఫించ్.. ఐపీఎల్ లో మాత్రం రాణించలేకపోయాడు.

ఈ మాజీ ఆస్ట్రేలియా కెప్టెన్ చాలా ఫ్రాంచైజీలకు ఆడినా అంచనాలు అందుకోలేకపోయారు. అయితే ఈ మెగా లీగ్ లో తన ఫేవరేట్ క్రికెటర్ ఎవరో చెప్పాడు. ఈఎస్పీయన్ క్రిక్ ఇన్ఫో తో ఇటీవల జరిగిన సంభాషణలో ఆస్ట్రేలియా వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ మాట్లాడాడు. ఇందులో భాగంగా ఐపీఎల్ చరిత్రలో అత్యుత్తమ ఆస్ట్రేలియన్ ఆటగాడిని ఎంచుకోవాలని ఆరోన్ ఫించ్ ను అడిగారు. ఆప్షన్స్ కూడా ఇస్తూ మైఖేల్ హస్సీ, గ్లెన్ మాక్స్వెల్, ఆడమ్ గిల్ క్రిస్ట్, మాథ్యూ హేడెన్, రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, డేవిడ్ వార్నర్ పేర్లను ఈ ఆసీస్ క్రికెటర్ ముందు ఉంచారు. ఈ లిస్ట్ చూసిన తర్వాత ఫించ్ వీరందరినీ వదిలేసి ఆల్ రౌండర్ షేన్ వాట్సన్ ను లీగ్ లో అత్యుత్తమ ఆస్ట్రేలియన్ ప్లేయర్ గా ఎంచుకోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. వార్నర్, గిల్ క్రిస్ట్ గతంలో హైదరాబాద్ జట్లకు టైటిల్స్ అందించారు. వీరిద్దరినీ కాదని వాట్సన్ ను సెలక్ట్ చేసుకున్నాడు. వాట్సన్ తొలి సీజన్ నుంచి అద్భుతంగా ఆడుతున్నాడు. ప్రారంభంలో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన ఈ ఆసీస్ ఆల్ రౌండర్ తొలి సీజన్ లోనే రాజస్థాన్ టైటిల్ గెలవడంతో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత చెన్నై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో పెద్దగా రాణించకపోయినా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరపున అదరగొట్టాడు.

# సొంతగడ్డపై బంగ్లాదేశ్‌కు బిగ్ షాక్.. నాలుగేళ్ల తర్వాత జింబాబ్వేకు టెస్ట్ విజయం



టెస్ట్ క్రికెట్ లో జింబాబ్వే చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. సిల్హెట్ వేదికగా బంగ్లాదేశ్ పై జరిగిన మ్యాచ్ లో మూడు వికెట్ల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. బుధవారం (ఏప్రిల్ 23) 174 పరుగుల లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి ఛేజ్ చేసి బంగ్లాదేశ్ కు షాక్ ఇచ్చింది. బంగ్లాదేశ్ వెళ్లిన జింబాబ్వే ఈ సంచలన విజయాన్ని నమోదు చేయడం విశేషం. నాలుగేళ్ల తర్వాత జింబాబ్వే టెస్టుల్లో విజయం సాధించడంతో వారి సెలెబ్రేషన్స్ ఓ రేంజ్ లో సాగాయి. చివరిసారిగా మార్చి 2021లో ఆఫ్ఘనిస్తాన్‌పై జింబాబ్వే టెస్ట్ గెలిచింది. 174 పరుగుల లక్ష్య ఛేదనలో జింబాబ్వేకు అదిరిపోయే ఆరంభం లభించింది. తొలి వికెట్ కు ఓపెనర్లు బెన్ కరన్ (44), బెన్నెట్ (54) 95 పరుగులు జోడించి విజయాన్ని ఖాయం చేశారు. అయితే ఈ దశలో బంగ్లాదేశ్ బౌలర్లు చెలరేగారు. ఒక్కసారిగా విజృంభించి వికెట్లు తీస్తాడం స్టార్ట్ చేశారు. 50 పరుగుల వ్యవధిలో 6 వికెట్లు తీసి జింబాబ్వేను ఒత్తిడిలో పడేశారు. చివర్లో వెస్లీ మాధేవేరే(19లి) జాగ్రత్తగా ఆడుతూ సంచలన విజయాన్ని అందించాడు. రెండు ఇన్నింగ్స్ ల్లో 9 వికెట్లు పడగొట్టిన బ్లెస్సింగ్ ముజారబానీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. బంగ్లా మూడో రోజు 4 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసిన బంగ్లాదేశ్ 255 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ నజ్ముల్ శాంటో (60 బ్యాటింగ్) ఓవర్ నైట్ స్కోర్ వద్ద ఔటయ్యాడు. ముజారబానీ 6 వికెట్లు తీసుకోగా.. చివర్లో లోయర్ ఆర్డర్ ను వెల్లింగ్టన్ మసకడ్జా పెవిలియన్ కు పంపాడు. అంతక ముందు జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 273 రన్స్ వద్ద ఆలౌటైంది. ఫలితంగా మొదటి ఇన్నింగ్స్‌లో ఆ జట్టుకు 82 రన్స్ ఆధిక్యం లభించింది. సీన్ విలియమ్స్ (59), బ్రియాన్ బెనెట్ (57) హాఫ్ సెంచరీలతో రాణించారు. బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్ లో 191 రన్స్‌కే ఆలౌటైంది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్ లో జింబాబ్వే 1-0 ఆధిక్యంలో నిలిచింది.

# బలగం భామ వాటితో సరిపెడుతోంది..!



మీనాక్షి చౌదరి యొక్క లేటెస్ట్ లుక్స్ డ్రీమ్ క్లోసెట్ నుండి సూటిగా ఉన్నాయి

చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసిన వారికి పెద్దయ్యాక సినిమా ఆఫర్లు రావడం చాలా అరుదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా వాళ్లని చూసిన ఆడియన్స్ పెద్దయ్యాక వారు లీడ్ రోల్స్ చేసినా ఆడియన్స్ ఇంప్రెస్ అవుతారా లేదా అన్నది చెప్పడం కష్టం. అలా చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి సక్సెస్ అయిన తరుణ్ కూడా కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు చేసిన సినిమాల వల్ల ఫేడవుట్ అయిపోయాడు. ఇక చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి హీరోయిన్ గా



కూడా చేసిన భామలు ఉన్నారు. వారిలో ఎవరు టాప్ రేంజ్ కి వెళ్లింది లేదు. ఈ క్రమంలో చైల్డ్ రోల్స్ చేసి మెప్పించిన కావ్య కళ్యాణ్ రామ్ మసూధ తో తిరిగి ఎంట్రీ ఇచ్చి బలగం సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. బలగం హిట్ తర్వాత ఒకటి రెండు సినిమాలు చేసిన కావ్య ఆ తర్వాత ఎందుకో అవకాశాలు అందుకోలేదు. సినిమా ఛాన్స్ లు ఎలా ఉన్నా అమ్మడు ఫోటో షూట్స్ తో మాత్రం కేక పెట్టిస్తుంది. సినిమాల్లో ఛాన్స్ లు రావాలంటే ఫోటో షూట్స్ తప్పనిసరి అనే విషయాన్ని కనిపెట్టిన అమ్మడు రకరకాల ఫోటో షూట్స్ తో రచ్చ రచ్చ చేస్తుంది. ఒక మోస్తారు ఇమేజ్ ఉన్న హీరోయిన్స్ కూడా సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకుంటారు. అందుకే కావ్య కళ్యాణ్ రామ్ కూడా అదే దారిలో అటు సినిమాల లెక్క ఎలా ఉన్నా సరే ఫోటో షూట్స్ విషయంలో మాత్రం చాలా ఫోకస్డ్ గా ఉంది. కావ్య ఫోటో షూట్స్ లో ఏదో తెలియని మ్యాజిక్ ఉంటుంది. అందుకే అమ్మడు ఎప్పుడు ఫోటో షూట్ చేసినా కూడా అది వైరల్ అవుతుంది. ముఖ్యంగా అమ్మడు శారీతో చేసే ఫోటో షూట్స్ కి ఫాలోవర్స్ పిచ్చెక్కిపోతున్నారు. తెలుగు హీరోయిన్స్ లో తనకంటూ ఒక సెపరేట్ ఐడెంటిటీ రావాలని ట్రై చేస్తున్న అమ్మడు ఫోటో షూట్స్ ని బ్లాక్ బస్టర్ అనిపిస్తుంది. ఐతే ఇలా ఫోటో షూట్స్ తో సరిపెట్టడమేనా సినిమాలు చేసేది ఏమైనా ఉందా అన్న కామెంట్స్ వినిపిస్తున్నా ఎవరు ఏమైనా అనుకోని తను చేసేది చేసుకుంటూ వెళ్తానని అంటుంది అమ్మడు. అంతేకాదు ఖాళీగా ఉన్నాం కదా అని ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా చేయకుండా కథల విషయంలో ఆచి తూచి అడుగులేస్తుంది కావ్య. అందుకే వరుస సినిమాలు చేయట్లేదని తెలుస్తుంది. మరి కావ్య కళ్యాణ్ రాం నెక్స్ట్ సినిమా ఏది అవుతుంది. ఫోటో షూట్స్ లో కాకుండా ఆమెను తెర మీద ఎప్పుడు చూస్తామంటూ ఆడియన్స్ ఆసక్తి చూపిస్తున్నారు.



కోర్టు నటి తన ఇన్‌స్టా టు సినిమా గ్లో-అప్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com